ప్రజాశక్తి

మంగళవారం 28 నవంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

దొనకొండలో సౌకర్యాలపై

ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం..

రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-దొనకొండ

దొనకొండలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయా, లేదా అనే విషయంపై పరిశీలించామని, దీనిపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. గతంలో దొనకొండలో పరిశ్రమల ఏర్పాటు నిమిత్తం ఎంపిక చేసిన భూములను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఉన్నతాధికారుల బృందం సోమవారం దొనకొండలో పర్యటించింది. దొనకొండలోని రుద్రసముద్రం, బాదాపురం, రాగమక్కపల్లి తదితర రెవెన్యూ గ్రామాల్లో ఎంపిక చేసిన భూములకు, రహదారులు, కరెంట్, వాటర్ తదితర మౌలిక సౌకర్యాలు ఎంతదూరంలో అందుబాటులో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. అనంతరం ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి చర్యలు చేపట్టాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నిర్ణయం తీసుకుంటాయన్నారు. కార్యక్రమంలో కనిగిరి ఆర్డీవో జాన్‌ఇర్విన్ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ గోపీకృష్ణ, తహశీల్దార్ సువర్ణ, రెవెన్యూ సిబ్బంది, ఏపీఐఐసీ సిబ్బంది పాల్గొన్నారు.

దొనకొండలో మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు

ప్రజల్లో విస్తృత చర్చలు

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తవుతుంటే ఇప్పటివరకు ఈ ప్రాంతాన్ని కన్నెత్తి చూడకుండా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పరిశ్రమల భూములు పరిశీలన చేపట్టడం కేవలం ఎన్నికల ఎత్తుగడేనంటూ పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు.

రైతుల దరిచేరని 'యంత్ర సేవ'

- కమిటీల ఏర్పాటులో జాప్యం
- సబ్సిడీల విడుదల కూడా ఆలస్యమే..
- నిబంధనల కారణంగా

అన్నదాతలకు లబ్ధి చేకూర్చని పథకం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వం రైతులకోసమంటూ తెచ్చిన వైఎస్ఆర్ యంత్ర సేవాపథకం రైతులకు లబ్ధి చూకూర్చలేదు. పలు నిబంధనల కారణంగా ఈ పథకం రైతులకు దూరమైంది. కమిటీల ఏర్పాటుతో పాటు సబ్సిడీ నిధుల విడుదలలో జాప్యం కూడా ఈ పథకం రైతులకు అందకపోవడానికి కారణాలు.. దీంతో బాపట్ల జిల్లాలో నిర్దేశించిన లక్ష్యానికి దూరంగా వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం ఉండిపోయింది.

వ్యవసాయంలో రైతులకు అవసరమైన యంత్ర పరికరాలను అందించి వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం 2021 అక్టోబరులో వైఎస్ఆర్ యంత్ర సేవా పథకాన్ని ప్రారంభించింది. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన అధునాతన వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై ఇస్తామని ప్రకటించారు. ఈ పథకం ద్వారా రైతులకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పిస్తామని చెప్పారు. ఇందుకోసం రైతు భరోసా కేంద్రాలకు అనుబంధంగా రైతులతో కస్టమ్ హయ్యర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. కేంద్రం పరిధిలో వ్యవసాయ యంత్ర పరికరాల పట్ల ఆసక్తి ఉన్న ఐదుగురు రైతులతో కమిటీలు ఏర్పాటు చేయాలి. సదరు కమిటీలకు సహకార బ్యాంకుల ద్వారా ట్రాక్టర్లు, డ్రోన్లు, వరినూర్పిడి యంత్రాలతో పాటు పలు చిన్నపాటి యంత్ర పరికరాలు అందజేయడం జరుగుతుంది. రైతుల నేతృత్వంలో ఏర్పాటు అయిన కేంద్రాల ద్వారా గ్రామంలో అవసరమైన రైతులకు వాటిని అద్దెకు ఇస్తారు. తద్వారా రైతులకు ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుంది. రైతు భరోసా కేంద్రాలనయితే ఏర్పాటు చేశారు గానీ ప్రారంభం నుంచి వాటి ద్వారా ఆశించిన మేరకు మేలేదీ రైతులకు జరిగింది లేదు. దీంతో రైతులతో కమిటీలు ఏర్పాటు చేయడానికే ఏడాదికి పైగా సమయం పట్టింది. రైతులు అంతగా ఆసక్తి చూపకపోవడంతో కమిటీల ఏర్పాటులో జాప్యం జరిగింది. మొత్తానికి జిల్లాలో ఉన్న 410 రైతుభరోసా కేంద్రాలకు అనుబంధంగా 409 కస్టమ్ హయ్యర్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. యంత్ర పరికరాల కొనుగోలులో ముందు నుంచి రైతులు పలు రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లక్షల వ్యయం చేసే సదరు యంత్రాలను తీసుకోవడంలో పలు నిబంధనల కారణంగా రైతులు ముందుకు రాలేదు. ప్రత్యక్ష నగదు బదిలీ పథకం కింద బ్యాంకులు ఇచ్చే రుణంలో 40 శాతం రాయితీ ఉంటుంది. ఇచ్చే రుణాన్ని ఒకేసారి కాకుండా మూడు దఫాలుగా ఇస్తారు. ఇలా రూ.15 లక్షల వరకు రుణం ఇస్తారు. రైతులే ముందు కొనుగోలు చేస్తే వారికి విడతల వారీగా నిధులు ఇస్తామని చెప్పారు. సబ్సిడీల విడుదలలో జాప్యం.. ఇవన్నీ కలసి యంత్రసేవా పథకం రైతులకు చేరువ కాలేదు. గతంలో రైతులకు రాయితీపై నేరుగా ట్రాక్టర్లు, ఇతర పరికరాలు ఇచ్చేవారు. రైతులు గ్రూపుగా ఏర్పడి రుణాలు అనే విషయం కారణంగా ఈ పథకం రైతులకు చేరువ కాలేదు. జిల్లాలో 410 రైతుభరోసా కేంద్రాలు ఉంటే ఇప్పటి వరకు రెండు విడతలుగా ▶ 2లో

స్పందనలో జేసీకి భూ కుంభకోణాలపై ఫిర్యాదు చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

ఒంగోలు లో నకిలీ స్టాంపులు, భూ కుంభకోణాలు, భూ ఆక్రమణలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఎం, సిపిఐ ఒంగోలు నగర నాయకులు డిమాండ్ చేశారు. భూఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం, సిపిఐ ఒంగోలు నగర కమిటీల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం స్పందనలో జేసీకి అర్జీ ఇచ్చారు.

మెయిన్ 3లో ▲

సముద్ర స్నానాలు ఆచరించేందుకు కొత్తపట్నం తీరానికి వచ్చిన భక్తులు

పోటెత్తిన భక్తులు

కార్తీక పౌర్ణమి

సందర్భంగా

తీరంలో జనసంద్రం

8లో ▲

నేడు కొమ్మారెడ్డి కేశవరెడ్డి స్మారక

సాహితీ అవార్డు ప్రదానం

పాల్గొననున్న

చరిత్రకారులు రమణమూర్తి,

ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

యుటిఎఫ్ సీనియర్ నాయకులు, ఐక్య ఉపాధ్యాయ పత్రిక మాజీ ప్రధాన సంపాదకులు, సాహితీవేత్త కొమ్మారెడ్డి కేశవరెడ్డి స్మారక సాహితీ అవార్డు ప్రదానోత్సవం ఒంగోలు అంబేద్కర్ భవనంలో మంగళవారం సాయంత్రం జరుగుతుందని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఓవి వీరారెడ్డి, డి.వీరాంజనేయులు తెలిపారు. కొమ్మారెడ్డి కేశవరెడ్డి జ్ఞాపకార్థం కుటుంబసభ్యుల సహకారంతో యుటిఎఫ్, సాహితీ స్రవంతి రాష్ట్ర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో సాహిత్య రంగంలో కృషి చేసిన వారికి ఈ అవార్డు ప్రదానం జరుగుతుందన్నారు. ఈ ఏడాది అవార్డును మాజీ శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యంకి అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ చరిత్రకారులు కొప్పర్తి వెంకట రమణమూర్తి, శాసనసమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు, విశ్రాంత ఏసిఎల్ డి.ఆంజనేయ రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నక్కా వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ హాజరవుతారన్నారు. సాహితీవేత్తలు, విద్యా రంగ శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

క్రీడలకు అధిక ప్రాధాన్యం

- ప్రతిభావంతులైన క్రీడాకారుల గుర్తింపు
- డిసెంబర్ 15 నుంచి వివిధ క్రీడలు
- ప్రెస్‌మీట్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ తెలిపారు. ఈ దిశగా 'ఆడుదాం ఆంధ్రా' పేరుతో రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా క్రీడా కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, స్టెప్ సి.ఈ.ఓ. ఎంవిఎస్ లోకేష్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ జి.రాజరాజేశ్వరితో కలిసి కలెక్టర్ తెలియజేశారు. ఈ క్రీడలకు సంబంధించిన లోగో, బ్రోచర్ మరియు మస్కట్‌ను ఆయన ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగాలలో ఈ క్రీడా పోటీలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. డిసెంబరు 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఈ పోటీలు (కాంపిటీటివ్ క్యాటగిరీ)లు ఉంటాయన్నారు. 15 ఏళ్లు పైబడిన పురుషులు, మహిళలు ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. ఈ నెల 27 నుంచే ఇందు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. పోటీలలో పాల్గొనే వారు వారి పేర్లను నేరుగా సచివాలయంలో, 1902 నెంబర్‌కి ఫోన్ చేసి నమోదు చేసుకోవచ్చన్నారు. స్థానికుల తోపాటు ఆయా ప్రాంతాలలో చదువుకుంటున్న వారు కూడా ఇందుకు అర్హులన్నారు. గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి ▶ 2లో

లోగో, బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

క్రీడలకు అధిక ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా కేవలం రెండు విభాగాలలో మాత్రమే పోటీకి అర్హులని కలెక్టర్ స్పష్టం చేశారు.

షెడ్యూల్ ఇదీ..

డిసెంబరు 15 నుంచి జనవరి 1వ తేదీ వరకు సచివాలయ స్థాయిలో, తరువాత రెండు వారాల పాటు మండల స్థాయిలో, జనవరి 16 నుంచి వారం పాటు నియోజకవర్గ స్థాయిలో, 22 నుంచి జిల్లా స్థాయిలో, 29 నుంచి రాష్ట్ర స్థాయి పోటీలు ఉంటాయన్నారు. పురుషులు, మహిళలకు వేర్వేరుగా ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. సచివాలయ, మండల స్థాయిలో ప్రైజ్ మనీ లేకుండా కేవలం ఎంపికలు మాత్రమే ఉంటాయన్నారు. నియోజకవర్గ స్థాయి నుంచి తొలి మూడు స్థానాలలో ఉన్న వారికి ప్రైజ్ మనీ ఉంటుందన్నారు. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా విజేతల వివరాలను అప్పటికప్పుడే రాష్ట్ర డేటా బేస్‌లో నమోదు చేస్తామన్నారు. ఫిబ్రవరి 3వ తేదీన విశాఖపట్నంలో ముగింపు ఉత్సవాలు ఉంటాయన్నారు. కాంపిటీషన్ క్యాటగిరీతోపాటు నాన్-కాంపిటీటివ్ క్యాటగిరీలో మూడు కిలోమీటర్ల మారథాన్, యోగా, టెన్నికాయిట్, ప్రముఖ సంప్రదాయ ఆటలు కూడా ఉంటాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు ఈ పోటీలలో పాల్గొనడానికి అనర్హులన్నారు. గ్రామ స్థాయిలో విజేతలైన వారిని మండల స్థాయికి, అక్కడ గెలుపొందిన వారిని నియోజకవర్గ స్థాయికి, వీరిలో విజేతలను జిల్లా స్థాయికి, గెలుపొందిన వారికి అనంతరం రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం కల్పిస్తామన్నారు. సచివాలయ, మండల స్థాయిలో జరిగే పోటీలకు బేసిక్ కిట్స్, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ప్రొఫెషనల్ కిట్స్ సరఫరా చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కిట్స్ అన్ని ఇప్పటికే జిల్లాకు చేరాయన్నారు.

వివిధ స్థాయిల్లో నిర్వహణ కమిటీలు

జిల్లాలో ఈ పోటీల నిర్వహణ కోసం పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఒలు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, ఆర్డీవోలను భాగస్వాములను చేస్తూ ప్రత్యేకంగా నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నిర్వహణ కోసం స్థానికులు, దాతల సహకారం తీసుకుంటామన్నారు. నియోజకవర్గ మరియు ఆపై స్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు అవసరమైన రవాణా, వసతి సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సచివాలయానికి 10 మంది చొప్పున జిల్లాలో 7190 మంది క్రీడా వాలంటీర్లను, 291 మంది పీడీ/పిఈటీలను క్రీడల నిర్వహణలో భాగస్వాములను చేస్తున్నామన్నారు. మొత్తం క్రీడల నిర్వహణ పర్యవేక్షణ, సమన్వయం కోసం జిల్లా స్థాయిలో ఒక కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

ఇద్దరు అంబాసిడర్ల నియామకం

అంతర్జాతీయ స్థాయిలో ఆత్మరక్షణ క్రీడలో బంగారు పతకం సాధించిన ఒంగోలుకు చెందిన పి.మనోజ్ సాయి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఖోఖో క్రీడలో బంగారు పతకం సాధించిన ముండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన పి శివారెడ్డిని క్రీడల అంబాసిడర్లుగా నియమించామన్నారు. ఈ క్రీడలలో పాల్గొనడంతో పాటు సహాయ సహకారాలు అందించాలని ప్రజలను కలెక్టర్ కోరారు.

రైతుల దరిచేరని 'యంత్ర సేవ'

(మొదటిపేజీ తరువాయి)

266 ట్రాక్టర్లు మాత్రమే ఇవ్వగలిగారు. వరి నూర్పిడి యంత్రాలు ఏడు ఇచ్చారు. కొంతమేర తైవాన్ స్ప్రేయర్లు, పవర్‌టిల్లర్లు, కల్టివేటర్లు, రోటవేటర్లు ఇచ్చారు. మొత్తంగా జిల్లాలో ఈ పథకం అందుబాటులో కొచ్చిన రెండేళ్ళలో రూ.12.54 కోట్ల విలువైన యంత్రపరికరాలు మాత్రమే ఇవ్వగలిగారు. ఆ మేరకు రూ.4.30 కోట్ల సబ్సిడీ మాత్రమే విడుదలైంది. దీంతో ఈ పథకం లక్ష్యానికి దూరమైంది.

ప్రజలకు అందుబాటులో ఉంటా

ప్రజాశక్తి-పిసిపల్లి: ప్రజలకు అందుబాటులో ఉండి శాంతి భద్రతలను కాపాడతానని నూతనంగా విధుల్లో చేరిన ఎస్ఐ జి కోటయ్య అన్నారు. సోమవారం ఆయన పీసీపల్లి మండల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేయడంలో ముందు ఉంటానని తెలిపారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను కాపాడుతానని తెలిపారు.

మనువాదుల కబంధ హస్తాల నుంచి

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపు

అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

గణతంత్ర, ప్రజాస్వామిక, లౌకిక, సామ్యవాద భావాలతో కూడిన భారత రాజ్యాంగం మనువాదుల చేతుల్లో చిక్కి విలవిలలాడుతున్నదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని మద్దులూరులో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ముందుగా గ్రామపెద్దలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆంజనేయులు మాట్లాడుతూ వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, మన దేశంలో ఉన్న అనేక మతాలు, కులాలు, జాతులు, అణగారిన వర్గాల అవసరాలను, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకొని భారత రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ప్రభుత్వ రంగం బలంగా ఉండాలని, అసమానతలు అంతరించాలని, సమానత్వం సాధించబడాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారని తెలిపారు. వారి ఆశలను, ఆశయాలను తుంగలో తొక్కి అనాగరిక కాలం నాటి మనుధర్మ పాలనను బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగం యొక్క మౌలిక లక్ష్యాలను తునాతునకలు చేసి సనాతన సాంప్రదాయాలను, అనాగరిక భావాలను ప్రజల మీద రుద్దుతున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో లౌకిక రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత భారత ప్రజలపై ఉందని ఆయన అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కులు మోడీ పాలనలో నిర్వీర్యం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాలకు ఆసరాగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి సామాజిక న్యాయానికి సమాధి కడుతున్నారని అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని, అందులో భాగంగా డిసెంబర్ 4న జరుగుతున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు, మాజీ ఎంపీటీసీ ఈసా మాలకొండయ్య, స్థానికులు దాసరి సింగారావు, మేళం ఆనందరావు, ఎం ధనుంజయ, బుర్రి బ్రహ్మయ్య, ఎన్ మాల్యాద్రి, నేలకూరి జనార్దన్ పాల్గొన్నారు.

జిల్లా సమావేశంలో ఆహ్వాన పత్రిక విడుదల చేస్తున్న నాయకులు

3న గాండ్ల తెలికుల

వనభోజన మహోత్సవం

ప్రజాశక్తి-పొదిలి

డిసెంబర్ 3న జరుగు గాండ్ల తెలికుల వనభోజన మహోత్సవం విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం పొదిలి పట్టణంలో రథం వీధిలోని మహాలక్ష్మమ్మ వీధిలో ప్రకాశం జిల్లా పొదిలి యూనిట్ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు అధ్యక్షతన కార్తీక వనభోజనం మహోత్సవ ఆహ్వానపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొదిలి యూనిట్ ప్రధాన కార్యదర్శి దాసరి గురుస్వామి మాట్లాడుతూ డిసెంబరు మూడో తేదీన పొదిలి పట్టణంలోని దర్శి రోడ్డులోగల గోశాలలో గాండ్ల తెలికుల వనభోజనం మహోత్సవం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ముందుగా సామూహిక శివపార్వతి కల్యాణ పూజా కార్యక్రమం జరుగుతుందని, తదుపరి సంఘ సమావేశం, అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ప్రధాన కార్యదర్శి దాసరి గురుస్వామి తెలిపారు. అనంతరం ప్రకాశం జిల్లా గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని గాండ్ల సామాజిక వర్గం అందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది దుడ్డు హరిప్రసాదు, కోశాధికారి ఏరువ వెంకట రామయ్య, యూత్ కన్వీనర్ అనూష, కార్యవర్గ సభ్యులు దాసరి లక్ష్మి, సావిత్రి, రాజ్యలక్ష్మి, చంద్ర కుమారి, దుడ్డు లక్ష్మి, బూదాటి లక్ష్మి, దర్శి సుహాసిని, శైలజ తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి.

జె.పంగులూరుమండలం, పంగులూరు గ్రామానికి చెందిన రాయిని వెంకట సుబ్బారావు అను నేను. నా భూమి కి చెందిన డాక్యుమెంట్ లు నెంబర్లు 713/1997, 714/1997గల డాక్యుమెంట్లను కవర్లో పెట్టి, మోటార్ సైకిల్ లో పెట్టుకొని వారం రోజుల క్రితం పంగులూరు నుండి ముప్పవరం మోటర్ సైకిల్ పై వెళుతుండగా, డాక్యుమెంట్లు ఉన్న కవర్ పోయింది. నా డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల దయచేసి ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

రాయిని వెంకట సుబ్బారావు.
పంగులూరు గ్రామం.
జె. పంగులూరు మండలం.
బాపట్ల జిల్లా.
సెల్. 9010610236.

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 304/2022

Between:-
కెనరా బ్యాంక్, స్వర్ణ బ్రాంచి
Rep. by its బ్రాంచి మేనేజర్ .....వాది
మరియు
కొడాలి లక్ష్మీ ప్రసన్న వగైరాలు ...... ప్రతివాదులు

To
D1) కొడాలి లక్ష్మీప్రసన్న W/o భానుప్రకాష్ ,
కొడవలివారి పాలెం, కారంచేడు మండలం,
బాపట్ల జిల్లా,

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 01-12-2023 న ఉ.10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని ఎడల మీ పరోక్షము నందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది : 01-12-2023

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

మహారాజశ్రీ రేపల్లె
సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S 8/2020

బిట్వీన్ :
కట్టా శ్రీనివాసరావు, S/o. శివయ్య
....వాది
And
షేక్.హనీఫ్, S/o. సర్దార్, D.No. 3-91/2
గుళ్లపల్లి, చెరుకుపల్లి (మం) బాపట్ల జిల్లా, రేపల్లె S.C.J.
....ప్రతివాది

O.S. 8/2020 గల దావాలో ప్రతివాదిపై ప్రామిసరీ నోటుపై బాకీ వసూలుకు దావా వేసి ఉన్నందున ప్రతివాది దావా సమన్లు తీసుకోకుండా 2 సం॥ల కాలంగా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేస్తున్నారు. తప్పించుకుని తిరుగుతూ ఉన్నారు. అందులకు ది.08.12.2023న కోర్టులో వాయిదా ఉన్నందున ఆ తేదీ రోజున కోర్టులో హాజరు కాగలరు.

ది. 08.12.2023 ఉ॥ 10.30 ని॥లకు హాజరు కాని పక్షంలో గౌరవ కోర్టువారు ప్రతివాదికి వ్యతిరేకంగా (Ex-party order) ఆజ్ఞను జారీ చేయగలరు అని కోర్టు వారి అనుమతితో తెలియజేయుచున్నాము.

G. KUMAR BABU
వాది తరుపు న్యాయవాది
రేపల్లె, ఫోన్ : 8497916084
27.11.2023

CHANGE OF NAME

I, **KONIKI POORNA PERAMAMBA** (Old Name), W/o. (Late) AKKESWARA RAO KONIKI, resident at D.No.37-1-16, Beside Prakasam Bhavan, Santhapeta, Ongole, Prakasam District- A.P., Have changed my name from **KONIKI POORNA PERAMAMBA,** (Old Name) **to POORNA KONIKI** (New Name) For all further purpose vide affidavit was before public notary dated 27-11-2023.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 288/2023

బట్టపోతుల చిన్నఓబయ్య ..వాది
ఎదిరి
1)బట్టపోతుల పెద్ద ఓబయ్య
2)బట్టపోతుల శ్రీనివాసులు ..ప్రతివాదులు

To,
ప్రతివాది వివరములు
D2) బట్టపోతుల శ్రీనివాసులు
అలియాస్ శ్రీను (Army) తండ్రి పెద్ద ఓబయ్య,
దంతెరపల్లి గ్రామం, సంజీవరావు పోస్ట్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై O.S లో అనగా O.S.NO: 288/2023 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు O.S లో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు ar O.S లో నీ పై కోర్టు వారు 14-12-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల సదరు దావాను కోర్టువారు పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
పి.లావణ్య,
వాది తరుపు న్యాయదులు,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9849832808

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 702/2023
IN
O.S.No: 288/2023

బట్టపోతుల చిన్నఓబయ్య ..పిటిషనర్/వాది
ఎదిరి
1)బట్టపోతుల పెద్ద ఓబయ్య
2)బట్టపోతుల శ్రీనివాసులు
...రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To,
రెస్పాండెంట్ / ప్రతివాది వివరములు
R2) బట్టపోతుల శ్రీనివాసులు
అలియాస్ శ్రీను (Army), తండ్రి పెద్ద ఓబయ్య,
దంతెరపల్లి గ్రామం, సంజీవరావు పోస్ట్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

నీ పైన I.A.NO: 702/2023 IN O.S.NO: 288/2023 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు I.A లో కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు I.Aలో నీ పై కోర్టు వారు 14-12-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల సదరు పిటిషన్‌ను కోర్టువారు పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
పి.లావణ్య,
పిటిషనర్ / వాది తరుపు న్యాయదులు,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9849832808

చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలి

మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, రాష్ట్రం బాగుపడాలంటే ఆయనను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. జనం కోసం జనార్ధన్, బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని నగరంలోని 5వ డివిజన్ (గోపాల్ నగర్)లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావుకు డివిజన్ నాయకులు, మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. అనంతరం జనార్ధన్ ఇంటింటికీ వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపు అత్యవసరమన్నారు. ఈకార్యక్రమంలో కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, షేక్ కపిల్ బాషా, డివిజన్ అధ్యక్షుడు ఆవుల శ్రీను, కొనంకి శ్రీనివాస్, మంచాల వెంకటేశ్వర్లు, మంచాల శ్రీనివాసులు, బొల్లినేని వాసు కష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో దామచర్ల జనార్ధన్‌రావు

యర్రగొండపాలెం : స్థానిక ఇజ్రాయేల్ పేటలో బాబుష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తోటా మహేష్ నాయుడు, చేదూరి లక్ష్మయ్య, వార్డు మెంబర్ చేదూరి కిషోర్, కొర్రపోలు యోహాన్, చేదూరి వెంకట్ పాల్గొన్నారు. **కొమరోలు :** కొమరోలు మండలం దద్దవాడ పంచాయతీ పరిధిలోని కంకరవాని పల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికీ తిరిగి వైసిపి ప్రభుత్వ వైఫ్యలాల గురించి ప్రజలకు వివరించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోనేని వెంకటేశ్వర్లు, మట్టమల్ల మోషే, పోనేని వెంకటేశ్వర్లు, వారదమ్మ, యాకోబు, రత్నం ,దానిమ్మ, పుల్లయ్య, యోహాన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో, టివిఎక్స్‌ఎల్‌ను ఢీకొన్న కారు

తొమ్మిది మందికి గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

గాయపడిన మహిళలు

కారు అదుపుతప్పి ఆటో, టివిఎస్ ఎక్స్‌ఎల్ వాహనాన్ని ఢీకొన్న ఘటనలో 9 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన లారీ యూనియన్ ఆఫీస్, జివిఆర్ ఫ్యాక్టరీ మధ్యలో రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. ఉలవపాడు మండలం అలగాయపాలెం గ్రామానికి మహిళలు ఫ్యాక్టరీలో పనికోసం ఆటోలో వస్తున్నారు. అదే సమయంలో ఆటోను కారు ఢీకొంది. దీంతో జాన్, వలి, వంశి, అభిలాష్ , లక్ష్మి, రమణమ్మ, మరియమ్మ, రాణి, స్రవంతి అనే వారికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనం, హైవే అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్ కు తరలించారు. కారు టివిఎస్ ఎక్సెఎల్ వాహనాన్ని ఢీకొన్న ఘటనలో శింగరాయకొండకు చెందిన సుబ్బారావు అనే వ్యక్తికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. హైవే మొబైల్ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎస్ఐ టి. శ్రీరామ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

పాకల తీరంలో 'కార్తీక' సందడి

ప్రజాశక్తి-శింగరాయకొండ

సముద్ర సాన్నానికి వచ్చిన ప్రజలు

కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్ర సాన్నానికి మండల పరిధిలోని పాకల సముద్ర తీరానికి ప్రజలు సోమవారం పెద్దఎత్తున తరలివచ్చారు. తెల్లవారు జాము నుంచే శింగరాయకొండ, టంగుటూరు, జరుగుమల్లి మండలాలు, కొండపి, కందుకూరు, కనిగిరి నియోజక వర్గం నుంచి ప్రజలు తరలివచ్చారు. సముద్రంలో స్నానాలు చేసి ఒడ్డున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాకల గ్రామంలో శివాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. మెరైన్ సిఐ కిషోర్ కుమార్ , శింగరాయకొండ ఎస్ఐ టి. శ్రీరామ్ ఆధ్వర్యంలో తీరంలో భారీ బందోబస్తు నిర్వహించారు. మెరైన్ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-మార్కాపురం

వ్యాస రచన పోటీల్లో స్థానిక వాసవీ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు రాణించారు. శ్రీసత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో 'ఆచార్య దేవో భవ' అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ఐదు బహుమతులను సాధించారు. పాఠశాలలో సోమవారం నిర్వహించిన పత్యేక కార్యక్రమంలో విజేతలను పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ కె.రంగయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

బ్లేడుతో గొంతుకోసుకొని..

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-చీరాల

చికిత్స పొందుతున్న రాజేష్

ఓ వ్యక్తి బేడుతో గొంతుకోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చీరాలలో సోమవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... చీరాల లక్ష్మీపురం కాలనికి చెందిన మల్లి రాజేష్ చీరాల మణిపురం బంగారం తాకట్టు పెట్టి నగదు తీసుకున్నాడు. తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించేందుకు ఓ ప్రవేట్ ఫైనాన్స్ సంస్థలో రూ.1.80 లక్షలు అప్పుతీసుకున్నాడు. రూ.1.20 లక్షలు చెల్లించి బంగారాన్ని తీసుకొని పరారీ అయ్యాడు. దీంతో తాను మోసపోయామని గ్రహించిన ఫైనాన్స్ సంస్థ మేనేజర్ శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఒన్ టౌన్ సిఐ శేషగిరిరావు కేసు నమోదు చేసి రాజేష్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చీరాల రామపురం రోడ్డులో తిరుగుతున్న రాజేష్‌ను సోమవారం అదుపులోకి తీసుకొనేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీంతో రాజేష్ పోలీసులతో ఘర్షణ పడ్డాడు. అనంతరం బ్లేడ్‌తో గొంతుకోసుకొని అత్మహత్యకు పాల్పడ్డాడు. క్షతగాత్రుడిని పోలీసులు హుటాహుటిన ఓ ప్రైవేటు అసుపత్రికి తరలించారు. రాజేష్‌పై గతంలో చీరాల పరిసర పోలీసుస్టేషన్లలో పలు కేసులు ఉన్నట్లు సమాచారం. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

న్యాయం చేయాలని కలెక్టరేట్ భవనం ఎక్కి

యువకుడు ఆత్మాహత్యాయత్నం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మూండస్తుల భవనం ఎక్కిన బెన్నీ

తనకు న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని ఓ యువకుడు బెదిరించాడు. ఉమ్మడి ప్రకాశం జిల్లా చిన్నగంజాం చెందిన బెన్నీ సోమవారం కలెక్టర్ కార్యాలయం లోని మూడంతస్తుల భవనం పైకెక్కి డీజిల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించాడు. రెండవ పట్టణ సిఐ జగదీష్ ఆధ్వర్యంలో పోలీసులు సిబ్బంది బెన్నీని చాకచక్యంగా పట్టుకుని కిందకు దించారు. అనంతరం బెన్నీ మీడియాతో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం దళిత నాయకులను నమ్మి తమ కుటుంబ సభ్యులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ప్రభుత్వం భూములు, నష్టపరిహారం ఇస్తామని చెప్పిందన్నారు. ఆ కేసులో తనకు ఉద్యోగం ఇస్తామని నమ్మించి 19 సంవత్సరాల నుంచి దళిత నాయకులు తిప్పుకొని ప్రస్తుతం కేసు రాజీ చేసుకోమని బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఓ దళిత నాయకుడు నువ్వు ఆత్మహత్య యత్నం చేస్తే నీకు ఉద్యోగం వస్తుందని గతంలో చెప్పారన్నారు. కలెక్టర్, జిల్లా ఎస్పి చుట్టూ అనేక సార్లు తిరిగినప్పటికీ న్యాయం జరగలేదన్నారు. తప్పని పరిస్థితుల్లో ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

పురుగుమందు తాగి యువకుడు మృతి

ప్రజాశక్తి- సంతమాగులూరు

ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు సుబాబుల్ తోటలో విగతజీవిగా కనిపించాడు. పోలీసుల కథనం ప్రకారం... వెల్లలచెరువు గ్రామానికి చెందిన రావి వెంకట సాయి కుమార్ (26) హైదరాబాదులోని ఓ ప్రైవేటు కంపెనీలో మూడేళ్ల పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశాడు. ప్రాజెక్టు పూర్తి చేసి అక్కడే ఉన్నాడు. వేరే కంపెనీలో ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఈ నేపథ్యంలో సాయికుమార్ తండ్రి రావి శ్రీరామమూర్తి వెన్ను నొప్పితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్నాడు. దీంతో సాయికుమార్ నెల క్రితం హైదరాబాదు నుంచి వెల్లలచెరువుకు వచ్చి ఇక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఇంటి నుంచి బయటకు వెళ్లిన సాయికుమార్ అర్ధరాత్రి వరకూ ఇంటికి రాలేదు. ఫోన్ చేసినా ఎత్తలేదు. దీంతో సాయికుమార్ తండ్రి శ్రీరామమూర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ శివకుమార్ తన సిబ్బందితో వెల్లలచెరువు గ్రామ సమీపంలోని పొలాల్లో గాలించారు. కామేపల్లి గ్రామ సమీపంలో సుబాబుల్ తోటలో సోమవారం సాయికుమార్ మతదేహాన్ని గుర్తించారు. మతదేహం పక్కనే పురుగుమందు డబ్బా పడి ఉంది. మతుడు మూడు నెలలుగా ఇంటి వద్దే ఉన్నాడని, కుటుంబ అవసరాల కోసం తీసుకున్న అప్పు గురించి ఆలోచిస్తున్నాడని, ఆ బాధతో పురుగుమందు తాగి చనిపోయి ఉండవచ్చునని సాయికుమార్ తండ్రి శ్రీరామమూర్తి ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

లారీ డ్రైవర్, క్లీనర్‌కు గాయాలు

ప్రజాశక్తి-కొమరోలు

ఎదురు వస్తున్న కారును తప్పించబోయి సిమెంట్ లోడ్‌లో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటనలో లారీ డ్రైవర్, క్లీనర్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటన కొమరోలు మండలం నల్లగుంట్ల పంచాయతీ పరిధిలోని కత్తుల వాని పల్లె గ్రామ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. మాచర్ల నుంచి గుత్తికి సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న కారును తప్పించే క్రమంలో అదుపు తప్పి బోల్తాకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

ప్రజాశక్తి - పర్చూరు

గుర్తుతెలియని వాహనంపై నుంచి జారిపడిన ఘటనలో ఓ మహిళ దుర్మరణం చెందింది. ఈ ఘటన మండల పరిధిలోని జాగర్లమూడి వద్ద సోమవారం చోటు చేసుకుంది. అందిన సమాచారం ప్రకారం... జాగర్లమూడికి చెందిన కొత్తపల్లి నాగేంద్రం (54) అనే మహిళ మందుల కోసం పర్చూరు వచ్చింది. తిరుగు ప్రయాణంలో గుర్తుతెలియని వాహనంపై వెళ్తూ జారి పడిపోయింది. తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్థానిక పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అనారోగ్యంతో బాధపడుతున్న బిటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ఎన్ఇసి కళాశాలలో బిటెక్ ద్వితీయ సంవత్సరం అభ్యసిస్తున్న ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం మల్లవరం గ్రామానికి చెందిన రేచల్ రెడ్డి (19) తలకు రాసుకునే వాస్మాల్ 33 ఆయిల్ తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. సోమవారం ఉదయం అపస్మారక స్థితిలో ఉన్న విద్యార్థినిని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని యాజమాన్యం తెలిపారు.

తగ్గుతున్న ధాన్యం ధరలు

పంట చేతికందే సమయంలో

ధాన్యం నూర్పిడి చేస్తున్న రైతు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఖరీఫ్‌లో రైతులు సాగుచేసిన వరి పంట చేతికందుతున్న తరుణంలో క్రమ క్రమంగా ధాన్యం ధరలు తగ్గుతున్నాయి. వేమూరు నియోజకవర్గంలో కొల్లూరు, వేమూరు అమర్తలూరు, చుండూరు, భట్టిప్రోలు మండలాల్లో వరి పైరు కోతకు సిద్ధమైంది. అక్కడక్కడ కోతలు కూడా ప్రారంభం అయ్యాయి. కొందరు రహదారి అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో హార్వెస్టర్లు వినియోగిస్తున్నారు. మరికొందరు మనుషుల ద్వారా కోతల కోస్తున్నారు. ఈ నేపథ్యంలో గత పది రోజుల క్రితం కొత్త ధాన్యం ధర 75కేజీల బస్తా రూ.1800 ఉండగా ప్రస్తుతం రూ.1500కు దిగజారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన వ్యవసాయ ధరలతో ధాన్యం ధరలు కూడా తగ్గితే నష్టాలు చవి చూడాల్సి వస్తుందని వాపోతున్నారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని ప్రకటించినప్పటికీ ఆ మేరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన దళారులు రాజ్యం ఏలుతున్నారని ఆరోపిస్తున్నారు. పూర్తిస్థాయిలో వరి కోతలు సిద్ధమై రైతులు ధాన్యాన్ని నూర్పిడి చేసే సమయం వస్తే ధర మరింత తగ్గుతుందేమోనని భయ పడుతున్నారు. ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకొని మద్దతు తన ప్రకటించిన విధంగా కొనుగోలు చేస్తే తప్ప దళారులు గిట్టుబాటు ధరకు కొనే పరిస్థితి లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ మేరకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ ఏడాది అధిక శాతం రైతులు 5204 బీపీటీ వరి వంగడాన్ని సాగు చేశారు. గత ఏడాది బీపీటీలు రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడంలో జాప్యం జరగటం వలన సాధారణ రకాన్ని సాగు చేసేవారు. క్రమంగా బీపీటీకి ధాన్యం ధరలు పెరగటంతో ఈ ఏడాది రైతులు అధిక శాతం బీపీటీ వరి వంగడం వైపు మొగ్గుచూపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండి పంటలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ ధాన్యం ధరలో ప్రైవేట్ మిల్లర్లు, వ్యాపారస్తులు ఇష్టానుసారంగా కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగానే ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో కోతలు ముగించుకుని కుప్పలు వేసే సమయానికి ఎలాంటి వాతావరణ పరిస్థితులు మారతా యోనని, ఓ ప్రక్క మదన పడుతుండగా మరోపక్క తగ్గుతున్న ధాన్యం ధరలు కలవరపెడుతున్నాయని రైతులు వాపోతున్నారు. ధాన్యం ధరలపై స్త్రీకరణ చేపట్టి మద్దతు ధర గిట్టుబాటు అయ్యే విధంగా ప్రభుత్వం చూడాలని కోరుతున్నారు.

ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్న తమ్మాజీరావు

జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మినీ జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. మార్టూరు కొణిదెన రోడ్డులోని వివిఎస్ఆర్ అండ్ ఎఎం డిగ్రీ కాలేజ్ నందు నిర్వహించిన జాబ్ మేళాకు 125మంది అభ్యర్థులు హాజరయ్యారు. హెటిరోడ్రగ్స్, ముత్తూట్ ఫైనాన్స్, ఫ్లెక్స్ టెక్ సొల్యూషన్స్, జాయలుకాస్, అల్ సెట్ సొల్యూషన్స్ కంపెనీ ప్రతినిధులు 51మంది అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తమ్మాజీరావు తెలిపారు. నేషనల్ కేరీర్ సర్వీస్ వెబ్ పోర్టల్‌లో అభ్యర్థులు తమ పేరు నమోదు చేసుకోవటం ద్వారా ఉపాధి అవకాశాలను పొందవచ్చని యంగ్ ప్రొఫెషనల్ హారిక సౌగంధి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రావి అంకమ్మ చౌదరి, సిహెచ్ రవికిరణ్, ప్లేస్ మెంట్ అధికారి శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు

అన్నదానం

ప్రజాశక్తి - చీరాల

కార్తీక మాసం, కార్తీక పౌర్ణమి, కార్తీక సోమవారం సముద్ర స్నానాల సందర్భంగా చీరాల నియోజకవర్గ తెలుగుదేశం ఇన్చార్జి ఎంఎం కొండయ్య సముద్ర స్నానాలకు విచ్చేసిన భక్తులకు వాడరేవు, రామాపురం నందు కేసరి, పులిహోర ప్రసాదములు అందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డేటా నాగేశ్వరరావు, రంగరాజు, ఎరిపిల్లి గోవిందు, గరికన కాశీరావు, కె దుర్గాప్రసాద్, ఓసిపిల్లి తాతారావు, కె పెంటయ్య, పిక్కి కోదండమ్, బొందు గురవయ్య, డి కోదండం, ధోని కనకరాజు, గోసాల శ్రీను, గరికిన చిన్న, కర్పూరపు సుబ్బలక్ష్మి, ఆకురాతి సుజాత, పడవల లలిత, పొట్టేటి రాజేశ్వరి, బోయిన శ్రీనివాసరావు, శింగరేసు కాళిదాసు, కౌతరపు జనార్ధనరావు, పాకల పాండు, నున్న జ్యోతిమైరామ్, నాసిక ఆనంద్, షేక్ సుభాని, షేక్ రజాక్, తోట సాంబశివరావు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం చేస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి నరేంధ్రవర్మ

బాపట్ల : కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానాలకు సూర్యలంక బీచ్‌కు వచ్చిన పర్యాటకులకు టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర వర్మ, జనసేన ఆధ్వర్యంలో సోమవారం అల్పాహారం ఏర్పాటు చేశారు. సూర్యలంక సముద్ర తీరంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు 50వేల మంది భక్తులు హాజరయ్యారు. దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. పుణ్యస్నానాలు ఆచరించి పూజల అనంతరం తిరుగు ప్రయాణానికి ఎక్కువ సమయం పట్టింది. ఇలాంటి సందర్భంగా భక్తుల ఆకలి తీర్చేందుకు తమవంత అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనసేన, టిడిపి సంయుక్తంగా అల్పాహారం అందజేసినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ప్రతి ఏటా కార్తీక పౌర్ణమికి సూర్యలంకకు చేరే పర్యాటకుల ఆకలి తీర్చేందుకు తమ వంతు కృషి చేస్తామని నరేంద్ర వర్మ తెలిపారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మినుము పంటలో పూసా హైడ్రోజెల్

పూసా హైడ్రోజెల్ ఇసుకలో కలుపుతున్న అధికారులు

ప్రజాశక్తి - వేటపాలెం

మెట్ట పంటల్లో తేమను పట్టివుంచి పంటకు అవసరమైనపుడు వర్షాభావ పరిస్థితుల్లో నీటిని విడుదల చేయు పూసా హైడ్రోజెల్ అనే గుళికల్ని ప్రయోగాత్మకంగా అమలు చేశారు. మండలంలోని పాపాయిపాలెం గ్రామంలో ఆత్మ పథకం ప్రకాశం ట్రైనింగ్ కో ఆర్డినేటర్, బాపట్ల డిఆర్సి సహాయ సంచాలకులు, చీరాల కోఆర్డినేటర్, బాపట్ల ఏరువాక కేంద్రం సాంకేతిక సహాయంతో గ్రామానికి చెందిన రైతు కరాంకి శ్రీనివాసరావు వ్యవసాయ క్షేత్రంలో మినుము పంటలో పూసా హైడ్రోజెల్ నిర్వహించారు. మినుము విత్తే ముందు ఒక కిలో పూసా హైడ్రోజెల్‌ను ఇసుకలో కలిపి ఎకరం విస్తీర్ణంలో సమంగా వెదజల్లిన తర్వాత విత్తన శుద్ధి చేసిన మినుము, టిబిజి 104రకం విత్త నాన్ని వెద జల్లించారు. బెట్ట పరిస్థితుల్లో పంటను పరిశీలించి, ఇతర రైతుల పంట కన్న ఎంత మెరుగ్గా దిగుబడి నిచ్చినదో నమోదు చేయాలని నిర్ణయంచినట్లు జిల్లా వనరుల కేంద్రం, జిల్లా ట్రైనింగ్ కోఆర్డినేటర్, ఎం విజయ నిర్మల తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల ఏరువాక కేంద్రం ఎంసి ఓబయ్య, చీరాల ఎడిఎ ఎఫ్రాయం, ఎఒ ఐ కాశీ విశ్వనాథ్, బి ఉమా మహేశ్వరి పాల్గొన్నారు.

మహిళలకు రంగవల్లుల పోటీలు

ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న మహిళా మండలి

ప్రజాశక్తి - చీరాల

స్థానిక మహిళా మండలి ఎపిఎస్ ఎసిఎస్టి వన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కమ్యూనిటీ రంగోలి పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 1ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కమ్యూనిటీ ఈవెంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏయిడ్స్ దినోత్సవం వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మీపద్మావతి చేతుల మీదగా బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీలలో ప్రాజెక్టు మేనేజర్ ఏ శ్రీనివాసరెడ్డి, సంధ్య, శిరీష, ఎఎన్ఎం అరుణ జ్యోతి, లలిత, ఏఒ గీత, సుకీర్తిన పాల్గొన్నారు.

వ్యవసాయానికి విస్తారంగా రుణాలు

బ్యాంక్ ఆఫ్ బరోడా చిన్న మల్లవరం బ్రాంచ్ మేనేజర్ రవికుమార్

బ్యాంకు మేనేజర్ రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు

తమ బ్యాంకు ద్వారా వ్యవసాయానికి విస్తారంగా రుణాలు ఇస్తున్నామని బ్యాంక్ ఆఫ్ బరోడా చిన్నమల్లవరం బ్రాంచ్ మేనేజర్ గడ్డం రవికుమార్ అన్నారు. రైతులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. బ్యాంక్ ఆఫ్ బరోడా చిన్న మల్లవరం బ్రాంచ్ లో "ప్రజాశక్తి"తో సోమవారం ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరంలో తమ బ్రాంచ్ ద్వారా రూ.50లక్షల వ్యవసాయ రుణాలు ఇచ్చామని తెలిపారు. వీటిలో రూ.7లక్షలతో ట్రాక్టర్ లోనూ రూ.50లక్షలతో నాలుగు కార్లు ఇచ్చామని తెలిపారు. వాటితో పాటు డ్వాక్రా మహిళలకు రూ.60లక్షలు, ఇతర రుణాలు రూ.20లక్షలు ఇచ్చినట్లు చెప్పారు. ఐదు ఎకరాల కన్నా ఎక్కువగా భూమి ఉన్న రైతులు తమ బ్యాంకు ద్వారా ఇంటి రుణాలు తీసుకోవచ్చని చెప్పారు. ఇల్లు తాకట్టు పెట్టి మార్టిగేజ్ లోన్లు, రెండున్నర ఎకరాలు ఉన్నవారికి ట్రాక్టర్ లోన్లు, నాలుగు ఎకరాల భూమి ఉన్నవారికి అగ్రికల్చర్ కారులోనూ ఇస్తున్నామని చెప్పారు. వీటికి ఆరు నెలలకు ఒకసారి పేమెంట్ చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. క్రాప్‌లోన్లు అత్యధికంగా ఎకరానికి రూ.1.40లక్షలు ఇస్తున్నామని తెలిపారు. ఐదు సంవత్సరాలు కలిపి రూ.3లక్షల వరకు మార్టిగెజ్ చేయకుండా, రూ.3లక్షలు దాటితే మార్టిగేజ్ చేసుకొని క్రాప్ లోన్లు ఇస్తున్నామని అన్నారు. రూ.3లక్షలలోపు వ్యవసాయ రుణాలకు లక్షకు రూ.3వేలు సబ్సిడీ ఇస్తారని తెలిపారు. రుణం రికవరీ అయిన వెంటనే సబ్సిడీని లబ్దిదారుని అకౌంటుకు జమ చేస్తామని చెప్పారు. బ్యాంకులో ఎక్కువ లావాదేవీలు జరుపుకునే కస్టమర్లకు ప్రీ అప్రూవ్డ్ పర్సనల్ లోన్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ రుణాలు 15నిమిషాల్లోనే మంజూరు చేసి కస్టమర్ల అకౌంట్లో జమ చేస్తామని చెప్పారు. తమ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు అవసరమైన సేవలు అన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే అందిస్తున్నట్లు తెలిపారు.

ఇండియన్ బ్యాంకు ప్రారంభిస్తున్న ఎంపి మోపిదేవి

ఇండియన్ బ్యాంకు ప్రారంభం

ప్రజాశక్తి - నగరం

మండలం చినమట్లపూడి గ్రామంలో ఇండియన్ బ్యాంక్ నూతన బ్రాంచిని వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బ్యాకింగ్ సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన బ్యాంక్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, జడ్పిటిసి నాగమణి, సర్పంచులు షేక్ గుల్జార్, చందోలు దేవదాసు, ఎంపీటీసీ షేక్ జరీన కరీమ్, మాజి ఎంపిపి వాసుదేవరావు, మాజి సర్పంచ్ షేక్ కరిముల్లా, అళ్ళిబుడా పాల్గొన్నారు.

క్రీడా పోటీల ప్రతులను ఆవిష్కరిస్తున్న డీన్ శ్రీనివాసరావు

అంతర్ కళాశాలల ఆటల పోటీలు

నేటి నుండి ఈనెల 30 వరకు

ప్రజాశక్తి - బాపట్ల

ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అంతర కళాశాలల క్రీడా పోటీలు ప్రథమ దశ స్థానిక వ్యవసాయ కళాశాలలో ఈనెల 28 నుండి 30వరకు జరగనున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ వి శ్రీనివాసరావు తెలిపారు. కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలో అంతర్, అనుబంధ కళాశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారని వివరించారు. వాలీ బాల్, బాల్ బాడ్మింటన్, బాస్కెట్ బాల్, షటిల్ బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, కారమ్స్ పోటీలు నిర్వహిస్తారని అన్నారు. విశ్వ విద్యాలయ ఉప కులపతి ఆర్ శారదాజయలక్ష్మిదేవి 28న పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. ప్రారంభ సభకు అధ్యక్షులుగా డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ పి సాంబశివరావు వ్యవహరిస్తారని తెలిపారు. పోటీల నిర్వహణకు క్రీడా మైదానంతోపాటు వసతి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల ప్రచార ప్రతులను ఆవిష్కరించారు. సమావేశంలో విశ్వవిద్యాలయం పిడి రవికాంత్‌రెడ్డి, నైరా వ్యవసాయ కళాశాల పిడి ఏ పురుషోత్తం, వ్యవసాయ కళాశాల ఓఎస్‌ఏ వెంకట శ్రీధర్, టి ప్రశాంత్ కుమార్, ఎం రవిబాబు, డి రమేష్ పాల్గొన్నారు.

కాంతమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

మాదాల నారాయణకు మాతృవియోగం

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని కెవిపాలెం సిపిఎం నాయకులు మాదాల నారాయణ, మాదాల నరసింహారావుల తల్లి మాదాల కాంతమ్మ (89) మృతి చెందారు. సోమవారం కెవిపాలెంలోని నారాయణ నివాసంలో కాంతమ్మ భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, జిల్లా కార్యదర్శి ఎస్‌డి హనీఫ్, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు, మాదాల వెంకటరావు, రైతుసంఘం నాయకులు నల్లూరి కృష్ణయ్య, పులి ఓబులరెడ్డి, కొల్లూరి వెంకటేశ్వర్లు, పి.సురేష్, పమిడి రామారావు నివాళులర్పించారు. మాదాల నారాయణ కుటుంబసభ్యులను పరామర్శించారు.

పోలీసులకు టీ షర్టులు అందజేస్తున్న దృశ్యం

మెరైన్ పోలీసులకు టీ షర్టులు పంపిణీ

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం పల్లెపాలెం బీచ్‌లో మెరైన్ పోలీసుల కోసం ఒక పోలీస్ ఔట్‌పోస్ట్, 30 టీ షర్టులు, బీచ్ సందర్శకులు మరియు గ్రామ ప్రజల కోసం 40 సిమెంట్ బల్లలను శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్ కరెస్పాండెంట్ చాపల కోటేశ్వరరావు సోమవారం ఉదయం కొత్తపట్నం మెరైన్ పోలీసులకు అందజేశారు. చాపల కోటేశ్వరరావు మరియు డాక్టర్ చాపల వంశీకష్ణ సహకారంతో కొత్తపట్నం శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్ మరియు ఒంగోలు శ్రీరామ్ మల్టీసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో సుమారు రూ.రెండు లక్షల విలువైన వీటిని కొత్తపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీసుల సహాయార్థం అందించారు. కార్యక్రమంలో శ్రీవాణి విద్యానికేతన్ కరెస్పాండెంట్ చాపల కోటేశ్వరరావు, చాపల మహేంద్రకుమార్ వర్మ, కొత్తపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఓగిరాల వెంకటేశ్వర్లు, ఏయస్ఐ ఖాన్, రాజు, స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-దర్శి

పెయ్యదూడల ఉత్పత్తి పథకం ద్వారా పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పశుసంవర్ధక శాఖ కార్యనిర్వహణాధికారి డాక్టర్ కాలేషా అన్నారు. మండలంలోని బొట్లపాలెం గ్రామంలో పెయ్యదూడల ఉత్పత్తి పథకంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాలేషా మాట్లాడుతూ లింగనిర్ధారణ వీర్యం ద్వారా కృత్రిమ గర్భధారణ చేసి పెయ్యదూడలను ఉత్పత్తి చేయవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు రాయితీ రూపంలో ఇస్తుందని, రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా 25 మంది పాడి రైతులకు అంగీకార పత్రంతో పాటు పశువులకు దాణ, మందులు, మినరల్ మిక్చర్ కేజీ వంతున పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ బసవయ్య, ఏహెచ్‌ఏలు, పాడి రైతులు పాల్గొన్నారు.

30న సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి-దర్శి

2022 ఏప్రిల్ ఒకటి నుండి 2023 మార్చి 31 వరకు మండలంలో చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహణ ప్రజావేదిక కార్యక్రమం ఈ నెల 30న జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.కుసుమకుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రజావేదిక జరుగుతుందని, కావున మండలంలోని ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మేట్లు, ఉపాధి హామీ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

యుటిఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఓ.వీరారెడ్డి, వీరాంజనేయులు

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ

ప్రజాశక్తి-దర్శి

దర్శిలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకు న్నారు. జిల్లా అధ్యక్షులుగా ఓ.వీరా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డి. వీరాంజనేయులు, జిల్లా గౌరవ అధ్యక్షులుగా రవి, సహాయ అధ్యక్షులుగా అబ్దుల్‌హై, జి.ఉమామహేశ్వరి, కోశాధికారిగా ఎం.చిన్నస్వామిలను ఎన్నుకున్నారు. దర్శి ప్రాంతీయ మండలాల జిల్లా కార్యదర్శిగా ధనిరెడ్డి వెంకటరెడ్డి రెండోసారి ఎన్నికయ్యారు. చీమకుర్తి ప్రాంతీయ మండలాల జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు ఎన్నికల అధికారిగా, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలు ఆమోదించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ముప్పరాజు శేషయ్య బాటలో పయనిద్దాం..

పెరిదేపి భగత్‌సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న భగత్‌సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు

ప్రజాశక్తి-కొండపి

కామ్రేడ్ ముప్పరాజు శేషయ్య ఆశయ సాధనకు ఆయన బాటలో పయనించాలని భగత్‌సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. సోమవారం ముప్పరాజు శేషయ్య వర్థంతి సందర్భంగా కొండపి ప్రభుత్వ ఆసుపత్రి, సాయి శ్రీనివాస్, దుర్గాదేవి ఆసుపత్రిలోని రోగులకు, ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు, బస్టాండ్ పరిసర ప్రాంతాల వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముప్పరాజు శేషయ్య చేసిన పోరాటాలు, కృషిని గురించి వివరించారు. అసోసి యేషన్ స్థాపించిన కాడ నుంచి ఇప్పటివరకు ఏఏ సేవా కార్యక్రమా లు చేశారో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో భగత్ సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మల్లెల రమేష్, రైతుసంఘం మండల నాయకుడు మల్లెల పెద్ద పేతురు, మల్లెల కొండయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు లక్కెపోగు దావీదు, సిఐ టియూ మండల కార్యదర్శి రూబెన్, సిపిఎం సీనియర్ నాయకులు అంగలకుర్తి చిన్నబ్రహ్మయ్య, కౌలు రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు మల్లెల చినపేతురు, నాగేశ్వరరావు, ఏసోబు, బ్రహ్మయ్య, సుందరయ్య పాల్గొన్నారు.

ఓట్ల కోసమే బిజెపి మోసం

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రావినూతల కోటిమాదిగ

ప్రజాశక్తి-శింగరాయకొండ

తెలంగాణ ఎన్నికల సమయంలో బిజెపి ప్రభుత్వం తిరిగి వర్గీకరణ అంశాన్ని తెరపైకి తేవడం కేవలం మాదిగల ఓట్ల కోసమేనని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ తెలిపారు. మరోసారి మాదిగలను బిజెపి మోసం చేసే విధంగా ఉందని, బిజెపి ప్రభుత్వానికి వర్గీకరణపై చిత్తశుద్ధి ఉంటే వర్గీకరణ బిల్లు పార్లమెంట్ ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ కొండపి నియోజవర్గ సమావేశం శింగరాయకొండ నక్షత్ర మినీ ఫన్షన్ హాల్ లో సోమవారం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ కొండపి నియోజవర్గ ఇంచార్జ్ రేణమాల మాధవ మాదిగ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రావినూతల వెంకటేష్ మాదిగ, కో-కన్వీనర్ పోనుగోటి ఉదయ్‌కుమార్ మాదిగ, మనోహర్ మాదిగ, ప్రకాశం మాదిగ, రవి మాదిగ, రోహిత్ మాదిగ, అజయ్ మాదిగ, పృథ్వీ, చంద్రహాస్, రాజ, జీవన్ పాల్గొన్నారు.

విచారణలో అలసత్వం వహిస్తే చర్యలు

జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-కొండపి

నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఉన్న బిఎల్‌వోలు ఓట్ల విచారణలో అలసత్వం వహిస్తే అటువంటి వారిపై కఠినచర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం కొండపిలోని శ్రీ సాయి సీతారామ కళ్యాణ మండపం నందు నియోజకవర్గ బిఎల్‌వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో బిఎల్‌వోలు ఓట్ల విచారణ చేసిన ఫాంలను డిసెంబర్ 5వ తేదీ నాటిని ఆయా తహశీల్దారు కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. నియోజకవర్గంలో టంగుటూరు, మర్రిపూడి మండలాలలో ఓట్ల సర్వే వెనుకబాటుతత్వం కనబడుతుందని, ప్రవర్తన మార్చుకోకపోతే చర్యలు తప్పని హెచ్చరించారు. పోలింగ్ బూత్ వారీగా ఓట్ల విచారణతో అలసత్వం వహించిన ఆయా బిఎల్‌వోలను ప్రత్యేకంగా విచారించారు. నియోజకవర్గంలో ఉన్న కళాశాలలో ఉన్న ప్రిన్సిపాల్ 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులను గుర్తించి పాం-6ను ఆయా బిఎల్‌వోలకు అందించాలని కోరారు. డిసెంబర్ 9వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ జాబితా ప్రచురించిన తరువాత అందులో ఏమైనా తప్పులుంటే ఆయా బిఎల్‌వోలు పూర్తిస్థాయిలో బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఈఆర్‌వో నారదముని, ఆరు మండలాల తహశీల్దార్లు, బిఎల్‌వోలు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో పోతినేని హరిప్రసాద్

పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తా..

అంజలి గ్రానైట్ అధినేత పోతినేని

ప్రజాశక్తి-కొండపి

వెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అబివృద్ధికి పూర్తిస్థాయిలో తోడ్పాటునందిస్తానని అంజలి గ్రానైట్ అధినేత పోతినేని హరిప్రసాద్ తెలిపారు. సోమవారం నాడు వెన్నూరు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో, ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ హరిప్రసాద్ గతంలో పాఠశాలకు గ్రామానికి చేసిన సేవలు కొనియాడారు. ఈ పాఠశాలకు హరిప్రసాద్ దాదాపు రూ.50 లక్షల వరకు ఖర్చు చేశారని చెప్పారు. ఇంకనూ అభివృద్ధి పనులకు ఏది అవసరం అయినా చేస్తానని హామీ ఇచ్చారు. సోమవారం నాడు గేట్లకు, ఫినిషింగ్ తీగకు, ఇంకా కొన్ని పనులకు గాను రూ.1,25,000 చెక్కు రూపంలో అందజేసినట్లు తెలిపారు. ఈ పాఠశాలలో చదువుకొని వ్యాపారరంగంలో ఉన్నత స్థాయికి చేరుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ బంధువు రామోజు సాంభేష్‌రావు విద్యార్థులను అభినందిస్తూ రూ.50 వేలు బహుమతి ప్రకటించి.. ఇచ్చారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి దాత హరిప్రసాద్, వారి కుటుంబసభ్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పోతినేని సిద్దార్థ, కనకసిందు, రామోజు సిద్దార్థ, రమాదేవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'పేస్'లో ఎన్‌సిసి డే వేడుకలు

ప్రజాశక్తి-టంగుటూరు

పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎన్‌సీసీ డే వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం పేస్ కళాశాల ఎన్‌సీసీ క్యాడేట్లు ఆర్మీ ఫార్మేషన్స్‌తో శత్రువులను కనుగొని వారిని ఏ విధంగా ఎదుర్కోవాలో క్షేత్రస్థాయిలో ప్రదర్శించారు. పేస్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభకు సభికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 34 ఏ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సత్యనారాయణ, కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ జీవీకే మూర్తి, స్టూడెంట్స్ డీన్ ఆర్ వీరాంజనేయులు, ఏఓ ఎం రమణబాబు, డిప్లొమా ప్రిన్సిపాల్ జి కోటిరెడ్డి, నేషనల్ క్యాడేట్ కార్ప్స్ ఆఫీసర్ ఎల్ టీ పద్వీ కష్ణ, పీడీ మధుసూదన్, కళాశాల అధ్యాపక సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్లు అధికసంఖ్యలో హాజరయ్యారు.

విఆర్‌ఓ మౌనికకి నివాళి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

శ్రీకాకుళం పట్టణం రైతుబజార్ సచివాలయంలో విఆర్వోగా పనిచేస్తున్న బి. మౌనిక ప్రమాదవశాత్తు గాయపడి బ్రెయిన్ డెడ్ అయింది. బ్రెయిన్ డెడ్ అయిన మౌనిక కుటుంబ సభ్యులు మౌనిక అవయవ దానానికి ముందుకు వచ్చారు. మౌనిక నుంచి సేకరించిన అవయవాల ద్వారా 5 మందికి జీవం పోశారు. మౌనిక త్యాగం ఐదు మందికి ప్రాణం పోసింది. ఈ సందర్భంగా మౌనిక చిత్రపటానికి కొనకనమిట్ల తహశీల్దార్ సాజిద, కార్యాలయ సిబ్బంది పూలమాల వేసి.. అంజలి ఘటించారు.

పనులను గుర్తించాలి: ఎంపిడిఓ

ప్రజాశక్తి-దర్శి

ఉపాధి పనులలో ప్రణాళికలతో తయారుచేసే పనులను గుర్తించి.. వారికి సహకరించాలని తాళ్లూరు ఎంపిడిఓ యువ కీర్తి అన్నారు. సోమవారం తాళ్లూరు మండలం మన్నేపల్లి గ్రామ పంచాయతీ నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ గ్రామ సభ నిర్వహించారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ సభనుద్దేశించి ఎంపీడీఓ మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ ఏడాది పనులు ఎక్కువగా చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మంచాల వెంకటేశ్వరరెడ్డి, ఏపీవో మురళి, టీఏలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.

సూర్యలంక తీరంలో కార్తీక శోభ

ప్రకాశక్తి - బాపట్ల రూరల్

తీరంలో కార్తీకమాస పూజలు

కార్తీక సోమవారం, పౌర్ణమి సందర్భంగా సూర్యలంక సముద్రతీరం పర్యాటకులతో కార్తీక మాసం శోభను సంతరించుకుంది. కృష్ణ, గుంటూరు, బాపట్ల జిల్లాల నుంచే కాకుండా తెలంగాణ ప్రాంతం నుంచి పర్యాటకులు పెద్ద ఎత్తున వచ్చారు. ప్రతి ఏడాది లాగే భక్తుల సంఖ్య పెరిగింది. సూర్యోదయానికి ముందే ఎంఎల్ఎ కోనా రఘుపతి దంపతులు సాంప్రదాయ దుస్తులు ధరించి సముద్రుడికి కార్తీక దీపం హారతి అందించారు. టిడిపి ఇంచార్జ్ వేగేసిన వర్మ ఆధ్వర్యంలో 50వేల మందికి అల్పాహారం ఏర్పాటు చేశారు. కర్లపాలెం మండల టిడిపి నాయకులు మాడా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. తెల్లవారుజాము నుంచే పోలీసులు ప్రధాన కూడలి ప్రాంతాల్లో పికెటింగ్ ఏర్పాటు చేశారు. సూర్యలంక దారి పొడవున ఎక్కడికి అక్కడ మార్గాన్ని చూపే బోర్డులు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చేశారు. వాహనాలు పార్కింగ్ చేయడం కోసం ప్రత్యేకంగా స్థలాన్ని సిద్ధం చేశారు. సముద్ర స్నానం ఆచరించి భక్తి శ్రద్ధలతో మొక్కలు తీర్చుకున్నారు. పొంగళ్ళు వడ్డించారు. యువత స్నానాలు చేస్తూ కేరింతలు కొట్టారు. గుర్రపు స్వారీ, నాలుగు చక్రాల మోటారు బైకులు ఎక్కి పర్యాటకులు సందడి చేశారు. అడవి పంచాయతీ కార్యదర్శి జిఆర్‌డి ప్రసాద్ తన సిబ్బందితో ఏర్పాట్లు చేశారు. రూరల్ సిఐ వేణుగోపాలరెడ్డి భద్రతను పర్యవేక్షించారు. దశాబ్దాలుగా కార్తీక మాసం సందర్భంగా వస్తున్న సంస్కృతి, ఆచారాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మెరైన్ సీఐ సుబ్బారావు అధ్వర్యంలో తీర ప్రాంతంలో గస్తీ నిర్వహించారు. గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి ముందస్తు రక్షణ చర్యలు చేపట్టారు. సుమారు 60వేల మంది భక్తులు వచ్చినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

సాయిబాబా ఆలయంలో కార్తీక మాస దీపోత్సవం

పర్చూరు : కార్తీక దీపోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయిబాబా ఆలయానికి భక్తులు పోటెత్తారు. మహిళలు బాబా పాలరాతి విగ్రహానికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. దీపాలు వెలిగించి దైవభక్తిని చాటుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన భరత నాట్యం అందరినీ ఆకట్టుకుంది. మండలంలోని చెరుకూచు అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం నిర్వహించినట్లు ఆలయ ఇఒ ఎం నాగయ్య తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగాధర్ పాల్గొన్నారు.

దేవాంగపురిలో కరపత్రాలు పంచుతున్న టిడిపి కార్యకర్తలు

మినీమేనిఫెస్టో కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

చంద్రబాబు ఆదేశాల మేరకు టిడిపి ఇన్చార్జ్ ఎంఎం కొండయ్య పర్యవేక్షణలో బాబు షఉరిటి, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో బాగంగా టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాలను మండలంలోని దేవాంగపురి పంచాయితీ 143వ పోలింగ్ బూతు పరిధిలో సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి దేవంగిపురి గ్రామ అధ్యక్షుడు పృథ్వీ లలిత మోహన్, ఐటీడీపీ గ్రామ అధ్యక్షుడు కర్ణ గిరీష్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి కష్టాలు

- నీటికోసం రోడ్డెక్కుతున్న మహిళలు
- రాజకీయ కక్షతోనే నీళ్లివ్వడంలేదని ఆవేదన
- ఐదురోజులకొకసారి ఇస్తున్నారని ఆరోపణ
- మిగిలిన రోజుల్లో ట్యాంకర్ల ద్వారా కొనుగోలు

ప్రజాశక్తి-కొండపి

జీవనానికి గాలి, నీరు, ఆహారం అవసరం. ప్రకృతిలో సహజ సిద్ధంగా దొరికే గాలి, నీళ్లకు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రోజువారీ అవసరాలకు వాడుకునేందుకు, త్రాగేందుకు సైతం నీటికి మండలంలోని మిట్టపాలెం గ్రామస్థులు అనేక కష్టాలు పడాల్సి వస్తుంది. అన్ని వసతులు ఉన్న నీటి కష్టాలకు అధికారుల వైఫల్యమే కారణమనేందుకు ఆ గ్రామమే ఉదాహరణ. ముసి నది ఏటి ఒడ్డున ఉన్న గ్రామం మిట్టాపాలెం. ఆ గ్రామంలో రెండు మంచినీటి పథకాల ట్యాంకు ఏర్పాటు చేశారు. ఆ ట్యాంకులకు ముసి నుంచి పైపు లైన్లు ద్వారా మంచినీటిని తెస్తున్నారు. కాని ఆ మోటార్లు ఇప్పుడు మరుగునపడ్డాయి. టిడిపి ప్రభుత్వం హాయాంలో రామతీర్థం జలాశయాల నుంచికొండపిలో స్టోర్ చేసి అక్కడ నుంచి నియోజకవర్గం లోని 27గ్రామాలకు నీటిని అందించారు. 27గ్రామాల్లో మిట్టపాలెం ఒకటి. ఆ నీటిని ఒక ఓవర్ హెడ్ ట్యాంకుకు నింపి కుళాయిలకు వదిలేవారు. వైసిపి అధికారానికి వచ్చిన తరువాత మంచినీటి కష్టాలు రోజురోజుకు పెరుగుతున్నాయని గ్రామస్థులు అంటున్నారు. గత కొన్ని నెలల నుంచి ఐదు రోజులకు ఒకసారి నీళ్లిస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. మిగిలిన రోజుల్లో ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేసుకుంటున్నారు. మంచినీరు అందక పశు పక్ష్యాదులు సైతం అల్లాడిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితులు మునుపెన్నడు చూడలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అదికారులు, ప్రజాప్రతినిదులు స్పందించి ఆదుకుంటారని ఎదురు చూస్తున్నారు. అయితే పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఉన్న ఒక్క బోరు కూడా పనిచేయడం లేదు. పంచాయితీ అధికారులు వదిలే నీరే గ్రామస్థులు దిక్కని అంటున్నారు. గ్రామంలో పేరుకు

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు (ఫైల్)

కుళాయిలు ఏర్పాటు చేశారు. చుక్క నీళ్లు రావు. నీటి పన్ను బలవంతంగా వసూళ్లు చేస్తారు. కనీసం నీటి పన్నుతోనైనా ఇంటింటికి నీళ్లు వచ్చేలా ఏర్పాటు చేయాలని అధికారులు చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఉపయోగం లేదని వాపోయారు. ఎప్పడు నీళ్ల వదులుతారో మాకు తెలియదు. వచ్చిన నీళ్ల అందరికీ సరిపోవడంలేదని చెబుతున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తాగునీటిని ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

అలంకార ప్రాయంగా మంచినీటి పథకాలు

నీళ్లు లేని వాటర్ ట్యాంకు

గ్రామంలో రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన మంచినీటి పథకాలు అలంకార ప్రాయంగా మారాయి. దానినుండి నీళ్లిచ్చి రోజులు గడిచిపోయాయి. నీటి పథకం ఉందన్న ఆలోచన కూడా ప్రజలు మర్చిపోయారు. కనీసం వాడుకునేందుకు బోర్లు నీరు లేక అల్లాడిపోతున్నారు.

పంచాయితీ కార్యదర్శిని చూసి ఆర్నెళ్లు

తమ గ్రామ పంచాయితీ కార్యదర్శిని చూసి 6నెలల అవుతుందని గ్రామస్థులు చెబుతున్నారు. ప్రజల సమస్యలు పట్టించుకోని అదికారులు ఎందుకు అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. రాజకీయం వత్తిళ్ల కారణంగా సామన్యులను బలిపశువులను చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

మాకు వాలంటీర్లు ఎక్కడ

మిట్టపాలెం గ్రామానికి ఐదుగురు వాలంటీర్లు ఉంటే వారిని సస్పెండ్ చేశారు. గతంలో అశోక్‌బాబు గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొనలేదని వారిని సస్పెండ్ చేశారని గ్రామస్థులు చెబుతున్నారు. ఆ తర్వాత ఇంత వరకు ఎవరిని నియమించలేదు. వాలంటీర్లు ఉంటే కొంతైన తీర్చేవారని అంటున్నారు.

ఎవరికి చెప్పకున్నా పట్టించుకోవడంలేదు

గూడూరి అన్నపూర్ణ

మంచినీటి సమస్యపై ఎవరికి పిర్యాదు చేసిన పట్టించుకోలేదు. ఎంపిడిఒకు చెప్పుకున్నా స్పందించలేదు. అదికారులకు మా గ్రామంపై ఎందుకు అంత కక్ష. కరెంటు సక్రమంగా ఉండదు. 6నెలల నుంచి మంచినీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం.

రాజకీయ కక్షతో అన్ని వసతులు నిలిపేస్తున్నారు

రావెళ్ల వెంకట రమణయ్య

గ్రామంలో ఉండే రాజకీయ కక్ష కారణంగా అన్ని వసతులు నిలివేస్తున్నారు. ఇంటికి వచ్చే సరికి మంచినీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నాం. ఎండిఒకు 4సార్లు అర్జీలు ఇచ్చిన నీళ్ల ఇవ్వలేదు. కార్యదర్శి ఎవరో తమకు ఇప్పటి వరకు తెలియని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గ్రామంలో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని అంటున్నారు.

మిర్చి పంటకు బొబ్బర తెగులు

ప్రజాశక్తి - పుల్లలచెరువు

మండలంలో వర్షాభావ పరిస్థితుల వల్ల మిర్చి రైతులకు వరుసగా మరో ఏడాది నష్టాలే మిగలనున్నాయి. ఇటీవల కాలంలో అల్పపీడనం కారణంగా మండలంలో కొన్ని గ్రామాల్లో తేలికపాటి వర్షం కురిసింది. మండలం మొత్తం మీద ఈ ఏడాది మిర్చి సాగు ఎక్కువగా ఉంది. దీనిలో భాగంగా వర్షాలు లేక కొన్ని మిర్చి తోటలు ఎండిపోవస్తున్నా, అక్కడక్కడా బోరు బావులకి కొద్దో గొప్పో నీరొస్తున్నా రైతన్నలకు ఈ సంవత్సరం పర్వాలేదు అనుకునే సమయంలో విద్యుత్ కోతలు, లో వోల్టేజ్ సమస్యలు వేధించాయి. వ్యవసాయానికి రోజుకు తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరా చెయ్యాలి. విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయని, ఒక్కో రోజు గంట, రెండు గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిర్చి పూత దశలో వచ్చేసరికి మిర్చిలో బొబ్బర తెగులు, నల్లి తెగులు, తామర పురుగు ఉధతి అధికంగా ఉంది. బొబ్బర తెగులు సోకిన మొక్క ఎదుగుదల లోపించడంతో పాటు వేగంగా ఒక మొక్క నుంచి మరొక మొక్కకు వ్యాపిస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ తెగులు సోకిన మొక్కలను గుర్తిస్తే వెంటనే పీకి

ఏపుగా పెరిగిన మిర్చి తోట

మిర్చితోటకు దూరంగా వేసినా ఫలితం లేదు.

రైతుల బాధ వరుణాతీతం..

మరోపక్క బయో రసాయన ఎరువులు పురుగు మందులతో రైతులు మోసపోతున్నారు. గడిచిన రెండు సంవత్సరాల నుండి వ్యవసాయ శాఖ వారు మిరపలో వచ్చు బొబ్బర ముడత, కుచ్చు ముడత, నల్లి తెగులు నివారణకు రైతన్నలకు అవగాహన కార్యక్రమం నిర్వహించింది లేదని రైతులు చెప్పుకుంటున్నారు. ఈ సంవత్సరం అన్ని వైపుల నుండి అప్పుల బాధే మిగులుతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కల్పించుకొని పుల్లలచెరువు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

రెండు ఎకరాలు కౌలుకు వేసుకున్నా

కాసిందరపు పుల్లయ్య, కౌలురైతు, పుల్లలచెరువు

రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి పంట వేశారు. ఈ సంవత్సరం నల్లి తెగులు, బొబ్బర తెగులు సోకింది. ఖరీదైన మందులు వాడుతున్నా తెగులు అరికట్టలేక పోతున్నా. ఇప్పటికే కౌలుతో కలిపి రూ.రెండు లక్షలు ఖర్చు పెట్టా. పెట్టుబడి తీరుతుందన్న నమ్మకం లేదు.

మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కటారు వెంకటేశ్వర్లు, రైతు, పుల్లలచెరువు

ఈ ఏడాది రైతులు మిర్చి పంటలు సాగు చేసి తీవ్రంగా నష్టపోయా. పెట్టుబడిగా ఎకరాకు రూ.75 వేలు నుంచి రూ.లక్ష దాకా ఖర్చు పెట్టాము. తెగుళ్ల సోకడంతో దిగుబడి వస్తుందన్న నమ్మకం లేదు. మిర్చి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

హైవే పై ఆక్రమణలు తొలగించండి

ప్రజాశక్తి - చీరాల

కలెక్టర్‌కు పిర్యాదు చేస్తున్న నాగార్జునరెడ్డి

జాతీయ రహదారి 216మీద చీరాల నుండి చిన్నగంజం వరకు రోడ్ మార్జిన్, డ్రెయిన్, ప్రక్కనే ఉన్న సోన భూములను ఆక్రమించి ఎటువంటి అనుమతులు పొందకుండా వివిధ హెూటల్స్, రెస్టారెంట్స్, ఆక్వాపాండ్స్, ఇతర వ్యాపార సంస్థలు చేపట్టిన అక్రమ నిర్మాణాలు తొలగించి, సంబంధిత ప్రవేట్ వ్యక్తులపై, వారికి సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్ నాగార్జునరెడ్డి స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తానాకాలనీకి చెందిన కోడూరి ఆనందరాజు ఆధ్వర్యంలో కటారిపాలెంకు చెందిన కొంతమంది వ్యక్తులు 15ట్రాక్టర్స్‌తో పెదవాలు ప్రాంతంలో రైతుల భూముల నుండి అక్రమంగా మట్టితీసుకువచ్చి ప్రభుత్వ శాఖలకు సంబంధం లేకుండా బస్సు షెల్టర్, గెస్ట్ హౌస్ నిర్మిస్తున్నామంటూ జాతీయ రహదారి భూములను ఆక్రమించి పూడ్చివేశారని పేర్కొన్నారు. ఈవిషయంపై జిల్లా జాయింట్ కలెక్టర్, చీరాల ఆర్డీఒ, వేటపాలెం తహసీల్దారుకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఈ ఆక్రమణల కారణంగా జంక్షన్ వద్ద ప్రజలు నిరంతరం ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.

పంచాయతీ రికార్డులు కాల్చేశారు.!

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

దగ్ధమైన రికార్డులు

గత కొంత కాలంగా పంచాయితీ కార్యాలయంలో నిధుల దుర్వినియోగంపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో సోమవారం రాత్రి పంచాయితీ కార్యాలయంలోని రికార్డులను గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టడం హాట్ టాపిక్ అయ్యింది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ నాయబ్రసూల్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. గుమస్తా చైతన్య, ఇఒ పిఆర్‌డి కె శ్రీనివాసరావును స్టేషన్‌కు పిలిచి వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటన ప్రమాదమా? లేక ఉద్దేశపూర్తకమా అనేది పోలీసు విచారణలో తెలియాల్సి ఉంది.

ప్రజాశక్తి

7

మంగళవారం 28 నవంబర్ 2023

ఆ రోడ్డులో ప్రయాణం..ప్రమాదం

ఎక్కడికక్కడ గుంతలు - వాహన చోదకులకు అవస్థలు

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

సబ్ డివిజన్ మండల కేంద్రాల నుంచి గ్రామాలకు వెళ్లే రోడ్లు ధ్వంసమయ్యాయి. ఏ రోడ్డు చూసినా గుంతల మయంగా కన్పిస్తున్నాయి. దీంతో పలు రకాల వాహనాలపై వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతలు ఎక్కువగా ఉండడంతో 2వ గేర్‌లో నడపాల్సి వస్తోందని, దీంతో డీజిల్‌కు అదనంగా ఖర్చవుతోందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యర్రగొండపాలెం నుండి పుల్లలచెరువుకు వెళ్లే ఆర్అండ్‌బి రోడ్డు 12 కిలోమీటర్ల నుంచి 30కి.మీ వరకు అక్కడడక్కడ గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉంది. యర్రగొండపాలెం మండలంలో గంజివారిపల్లి నుంచి గుర్రపుశాల గ్రామం వరకు పంచాయతీ రాజ్ రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో పాటు రోడ్డు మార్జిన్‌లో కంపచెట్లు పెరిగి వాహనాల రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉంది. త్రిపురాంతకం మండల కేంద్రం నుంచి ఒడ్డుపాలెం, ముడివేములకు వెళ్లే రోడ్డంతా గుంతలే. దీంతో వాహన రాకపోకలకు అసౌకర్యంగా ఉందని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిపోవడంతో గ్రామాలకు నడిపేందుకు ఆటో డ్రైవర్లు విముఖత చూపుతున్నారు.

గారపెంట చెంచుగూడెం రోడ్డు దుస్థితి

గేర్లు ఎక్కువగా వేస్తుండడంతో అదనపు డీజిల్ ఖర్చవుతుందని వారు చెప్తున్నారు. పంచాయతీ రాజ్ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని జిల్లా ఉన్నతాధికారులకు గ్రామీణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మరమ్మతులకు నోచుకోని గూడెం రోడ్డు

పుల్లలచెరువు మండలంలోని పంచాయతీ రాజ్ రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. మరమ్మతులకు నోచుకోకపోవడంతో రోడ్డుపై ప్రయాణం నరకంగా మారుతోంది. పుల్లలచెరువు పంచాయతీ నుంచి నూతనంగా పంచాయతీగా ఏర్పాటు అయినా గారపెంట గిరిజన గూడెంకు వెళ్లే రోడ్డు గుంతలతో దారుణంగా ఉంది. 2004లో టీడీపీ హయాంలో సగం, 2005లో కాంగ్రెస్ వచ్చాక మిగతా సగం బీటీ రోడ్డును నిర్మించాయి. పంచాయతీ రాజ్ పరిధిలో ఉన్న గారపెంట గిరిజన గూడెం రోడ్డు 15ఏళ్లుగా మరమ్మతులకు నోచుకో లేదు. రోడ్డుపై తారు లేచిపోయి రాళ్లు బయటపడి పెద్ద పెద్ద గంతలు ఏర్పడ్డాయి. మండల కేంద్రమైన పుల్లలచెరువు నుంచి గారపెంటకు 8కిమీ దూరం వుండగా, మొత్తం రోడ్డు పూర్తిగా పాడైపోయింది. గారపెంట గిరిజన గూడెంతో పాటు చెన్నపాలెం, చెంచుగూడెం ప్రజలు ప్రతినిత్యం సరుకులు, వైద్యం, రేషన్ బియ్యం కోసం పుల్లలచెరువుకు వస్తుంటారు. దీంతో బస్సు, ఆటో, బైకులపై ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

సగం కోతకు గురైన రోడ్డు

స్పందనలో డిఆర్‌ఒకు వినతి పత్రం ఇస్తున్న గ్రామస్థులు

ప్రభుత్వ స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనానికి కేటాయించిన స్థలాన్ని గుడిని పేరుతో కొందరు ఆక్రమించడానికి చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరుతూ మార్టూరు నేతాజీనగర్ - రామ్ నగర్ కాలనీ వాసులు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో స్పందన ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ పివి రమణకు వినతి పత్రం అందజేశారు. 45సంవత్సరాల క్రితం స్థానిక నేతాజీనగర్ - రాంనగర్ కాలనీలను ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారు. కాలనిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనం నిర్మించే నిమిత్తం 10సెంట్లు స్థలాన్ని కేటాయించుకున్నట్లు కాలనీ వాసులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాలనికి చెందిన గుంటూరు శంకరరావు అనే వ్యక్తి చిన్న గుడి నిర్మించుకోవడానికి కాలనీ పెద్దలను అనుమతి కోరి అక్కడ గుడి నిర్మించాడు. ఇప్పుడు ఆ గుడిని చూపించి అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలంతో పాటు ప్రక్కనే ఉన్న ప్రభుత్వ ఫోరం బోకు స్థలాన్ని కూడా తప్పుడు డాకుమెంట్స్ సృష్టించి, అధికారులను తప్పుదారి పట్టించి, స్థలం చుట్టూ ఇనుప కంచె నిర్మించి, ఆక్రమించడానికి ప్రయతిస్తున్నట్లు కాలనీ వాసులు వినతి పత్రంలో పేర్కొన్నారు. అధికారులు డాక్యుమెంట్స్ పరిశీలించి కాలనీ వాసులకు న్యాయం చేయాలని కోరారు.

ప్రత్యేక పూజల్లో జడ్జి హరీష్

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని రేణింగవరం గ్రామంలో వేంచేసి ఉన్న భ్రమరాంబ సమేత ముక్తేశ్వర స్వామిని నల్గొండ జిల్లా దేవరకొండ జూనియర్ సివిల్ జడ్జి కెవిఎస్ హరీష్ బాబు సోమవారం దర్శించుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలో ఆయన పాల్గొన్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అర్చకులు మురళి మంత్రోచ్చారణతో జడ్జిని ఆలయంలోకి సాదరంగా ఆహ్వానించి ఆశీర్వదించారు.

జడ్జి హరీష్‌కు ఆశీర్వాదం

ట్రాఫిక్‌పై నియంత్రణ ఏదీ?

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలులో రోజు రోజుకు ట్రాఫిక్ పెరిగిపోతుంది. వాహనాల సంఖ్య పెరుగుతుంది. వాటి అవసరాలకు తగ్గట్లు రోడ్ల విస్తరణ జరగలేదు. కారణంగా ఇరుకు మార్గంలో ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పుకోవటానికి నానా అవస్థలు పడాల్సి వస్తుంది. స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద నుండి చావలి సెంటర్, పాత కేర్ కళాశాల వరకు రహదారి ఇరుకుగా ఉండటంతో ఈ ప్రాంతంలో వాహన చోదకులకు ప్రయాణం నరకయాతన అవుతుంది. ఈ మార్గంలో స్టేట్ బ్యాంకు తోపాటు మద్యం దుకాణం ఉండటం వలన వాహనదారులు రహదారిపైనే వాహనాలు నిలిపివేస్తున్నారు. దీంతో పాఠశాల బస్సులు, ప్రభుత్వ బస్సులు, ఇతర వాహనాలు తిరగటానికి తీవ్ర ఆటంకంగా మారుతుంది. అలాగే చావలి సెంటర్ నుండి ఆంధ్ర బ్యాంకు వరకు కూడా ఇదే పరిస్థితి నెలకొంది. గ్రామంలోనే కాక ఇతర ప్రాంతాల నుండి వచ్చే ఆయా రకాల పాఠశాల, కళాశాల బస్సులతో కూడా ట్రాఫిక్ పెరిగిపోతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సాయంత్రం 4గంటల నుండి 6గంటల వరకు ఈ రహదారి మార్గంలో పాఠశాల, కళాశాల బస్సులు వచ్చే సమయంలో ట్రాఫిక్ నిలిచిపోయి వివిధ పనులపై వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ట్రాఫిక్‌లో నిలిచిపోయిన స్కూల్ బస్సులు

ఊసే లేని రహదారి విస్తరణ పనులు

స్థానిక ప్రధాన రహదారి ఇరుకు మార్గంగా ఉండి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగుతోంది. రహదారి విస్తరించాలని గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ప్రయత్నించారు. అయినప్పటికీ అది నెరవేరలేదు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలోనైనా ఆ సమస్య తీరుతుందని ప్రజలు భావించారు. అయితే మంత్రి నాగార్జున చేపట్టిన చర్యలు ముందుకు సాగలేదు. దీంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా రహదారి విస్తరణ నిలిచిపోయింది. ట్రాఫిక్ సమస్యపై అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఆ మంచినీటి బావికి 84 ఏళ్లు

ప్రజాశక్తి - పంగులూరు

చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కడ మంచినీళ్లు దొరక్కపోయినా ఈ బావిలో మాత్రం మంచినీరు పుష్కలంగా ఉంటాయి. వేసవిలో కూడా కావాల్సినంత నీటిని అందిస్తూ పంగులూరు గ్రామ ప్రజలకు 8దశాబ్దాలకుపైగా దాహార్తిని తీరుస్తూ ఉంది. గ్రామంలోని పోలేరమ్మ గుడి వెనుక వైపున ఉన్న ఈ మంచినీటి బావిని 1941లో అప్పటి పంచాయతీ సర్పంచ్ బాచిన వీర రాఘవయ్య, ఉప సర్పంచ్ రావూరి బుల్లయ్య ఆధ్వర్యంలో నిర్మించారు. అప్పట్లో గ్రామంలో ప్రతి ఇంటిలో, ప్రతి వీధిలో బావులు ఉండేవి. అయితే గ్రామ ప్రజలు ఆ బావులు నీటిని వాడుకకు ఉపయోగించేవారు. త్రాగటానికి మాత్రం ఈ బావి నుండే గ్రామం మొత్తం నీటినీ తీసుకు వెళ్తుండేవారు. గ్రామ ఊర చెరువు ఒడ్డున దళిత కాలనీకి ఆనుకొని, చెరువుగట్టుపై తీసిన రెండు మంచినీటి బావుల నీరు కూడా బాగానే ఉండేవి. అయినా గ్రామం ప్రజలు మొత్తం కావిళ్ళతో మంచినీటిని తీసుకు వెళ్లేవారు. మధ్యలో ఒక సంవత్సరంలో కొద్ది రోజులు మాత్రం ఈ బావి ఎండిపోయింది. అంతకుమించి ఈ బావి ఎప్పుడు తాగునీటిని అందిస్తూనే ఉంది. ఇటీవల కాలంలో పంగులూరు రోటరీ క్లబ్ వారు ఈ బావినీటి ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. స్వచ్ఛమైన తాగునీటిని గ్రామ ప్రజలకు అందిస్తున్నారు. అయితే కొంతకాలంగా ఈ బావికి చుట్టూ నిర్మించిన బేషిన్ గచ్చు పగిలిపోయి శిధిలావస్థకు చేరింది. దీంతో రోటరీ క్లబ్ కమిటీ రూ.60వేలతో బావి బేషిన్‌కు పూర్తి మరమ్మతులు చేయించారు. రోటరీ గంగ ద్వారా గ్రామ ప్రజలందరికీ మంచినీటిని అందించేందుకు కార్యక్రమాన్ని చేపట్టినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు కరణం హనుమంతరావు, కోశాధికారి గుర్రం ఆంజనేయులు, రోటరీ కన్వీనర్ చిలుకూరు వీర రాఘవయ్య తెలిపారు. పంచాయతీలో ఇంత సుదీర్ఘ కాలం వాడుకలో ఉండి, ప్రజలకు తాగునీటిని అందిస్తున్న బావి ఇది ఒక్కటే అనడంలో ఎలాంటి సందేహం లేదు.

తాగునీటి అవసరాలు తీర్చుతున్న భావి

గ్యాస్ స్టౌ అందజేస్తున్న బండారుపల్లి హేమంత్

గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని బుర్లవారిపాలెం పంచాయితీ బేరిపురం గ్రామం యానాది కాలనీలో ఎస్టీలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన గ్యాస్ పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు, నేషనల్ హెల్త్ కార్డ్స్, ఈశ్రమ్ కార్డులు సోమవారం పంపిణీ చేశారు. ఎస్‌సి మోర్చ నాయకులు కాకుమాని సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి బాపట్ల జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, పార్లమెంట్ కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్, బాపట్ల జిల్లా కార్యదర్శి కాకర్ల శ్రీ వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పామంజి రాంబాబు, చీరాల టౌన్ అధ్యక్షులు శంకరశెట్టి నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా నాయకులు మేడికొండ భరణిరావు, యువమోర్చా జిల్లా కార్యదర్శి మనోహర్‌రెడ్డి, చీరాల టౌన్ ప్రధాన కార్యదర్శి అవ్వారు హను ప్రసాద్ పాల్గొన్నారు.

అధ్వానంగా రోడ్లు

ప్రజాశక్తి - చుండూరు

దారుణమైన పరిస్థితుల్లో మండలంలోని వివిధ రోడ్లు ఉన్నాయి. చుండూరు నుండి తెనాలి, చుండూరు నుండి ఆలపాడు, చుండూరు నుండి మోదుకూరు, చుండూరు నుండి పరిమి గ్రామాలకు వెళ్లే రోడ్లు అన్ని గుంతలు పడి అద్వాన్నంగా ఉన్నాయి. ఆయా రోడ్లలో బస్సుల్లో ప్రయాణించడానికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వాహనాలు పాడైపోతున్నాయని వాహన చోదులు చెబుతున్నారు. ఆ రోడ్లలో ప్రయాణం చేయాలంటే ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలం మొత్తం రోడ్లు ఇదే పరిస్థితిలో ఉన్నాయి. తక్షణం అధికారులు స్పందించి రోడ్లలో గుంతలకు కనీసం మట్టయినా నింపి ప్రయాణానికి అనువుగా మార్చాలని, రోడ్లు నిర్మాణం చేయాలని కోరుతున్నారు.

గులకరాళ్లు లేచి అద్వాన్న రోడ్డు

ఆకు పూజల్లో ఉభయ దాతలు కోటేశ్వరరావు దంపతులు

వైభవంగా ఆకు పూజ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని సింగరకొండ క్షేత్రంలో కొలువైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి సోమవారం లక్ష తమలపాకుల పూజ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. సుప్రభాతం గోపూజ, బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేకం, అలంకరణ తదుపరి వేదపండితులు, అర్చకులు ఉభయ దాతలు వేదస్వస్తి మంగళ వాయిద్యంలతో ఆలయ ప్రదక్షిణ చేశారు. గణపతి, సుబ్రహ్మణ్య స్వామికి జీవధ్వజ ఉష్ఠవాహనానికి, నారికేళ ఫల సమర్పణ, గణపతి పూజ, ఋత్విక్వరుణ, లక్ష తమల పాకుల పూజ నిర్వహించారు. అనంతరం స్వామివారికి మహానివేదన, పంచహారతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలు కోరిసపాడు మండలం కుర్రవానిపాలెం గ్రామ వాస్తవ్యులు నాదెండ్ల కోటేశ్వరరావు దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పూజ అనంతరం దేవస్థానం వేదపండితులు, అర్చకులు ఉభయదాతలను, భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పోటెత్తిన భక్తులు

- కార్తీక పౌర్ణమి సందర్భంగా తీరంలో జనసంద్రం
- ప్రత్యేక పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి-కొత్తపట్నం, చీరాల

కార్తీక పౌర్ణిమ సందర్భంగా ప్రకాశం, బాపట్ల సముద్ర తీర ప్రాంతాలకు భక్తులు పోటెత్తారు. కొత్తపట్నం, చీరాల, బాపట్లలోని తీర ప్రాంతాల్లో భక్తులతో సముద్రతీర ప్రాంతం కిటకిటలాడింది. వేకువజామున నుండి సాయంత్రం వరకు జనం పెద్ద సంఖ్యలో పాల్గొని.. సముద్ర స్నానాలు ఆచరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది, మెరైన్ సిబ్బంది ప్రత్యేకంగా చెక్‌పోస్టులను ఏర్పాటుచేశారు.

వాడరేవులో తీరానికి వచ్చిన ప్రజలు

తీరంలో ప్రత్యేక పోలీసు బలగాలు..

కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పోలీసు బలగాలు తీరంలో పర్యటించాయి. భక్తులు సముద్ర స్నానాలకు వచ్చే అవకాశం ఉన్నందున ఆదివారం నుండే పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు జాగ్రత్తగా గజ ఈతగాళ్లను కూడా సిద్ధంగా ఉంచారు.

స్పందనలో వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్పందనలో వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన పరిష్కారం చూపారు. కొన్నింటిని పరిశీలన, మరికొన్నింటిని సంబంధితశాఖ అధికారులు విచారించాలని ఆయన ఆదేశించారు. స్పందనలో వస్తున్న అర్జీలను సమగ్రంగా విచారించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. బాధితుల సంతప్తి స్థాయి పెరిగేలా నాణ్యతతో పరిష్కరించాలని ఆయన సూచించారు. తిరస్కరణకు గురైన అర్జీలను సైతం నిశితంగా పరిశీలించి స్పష్టమైన కారణాలు చూపాలన్నారు. పంచాయతీ శాఖలో రెండు, గహ నిర్మాణ శాఖలో రెండు, పోలీస్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల్లో గడువు తీరినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. పునరావతం అయ్యే అర్జీలపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. రెవెన్యూశాఖలోనే 24 అర్జీలు పెండింగ్లో ఉండడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. చీరాల ఆర్డిఓ పరిధిలో–6 అర్జీలు, బాపట్ల ఆర్డిఓ పరిధిలో–9 అర్జీలు, మిగిలినవి రేపల్లె ఆర్డిఓ పరిధిలో ఉన్నాయన్నారు. వాటిని నాణ్యతతో పరిష్కరించాలని ఆయన పలు సూచనలు చేశారు. జె.పంగులూరు, చెరుకుపల్లి, వేటపాలెం మండలాలలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో నిర్వహించినప్పటికి అర్జీలు పరిష్కారం గాకపోవడం ఏమిటని నిలదీశారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

వికసిత్ సంకల్ప యాత్ర జిల్లాలో జయప్రదం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సహకరించాలని కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. జిల్లాలో క్షేత్రస్థాయి పరిశీలనకు త్వరలో ఢిల్లీ నుంచి ప్రత్యేక అధికారి రానున్నారని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు కార్డులు అందించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన సెక్టోరియల్ అధికారులకు త్వరలో శిక్షణ కార్యక్రమం ఉంటుందని, సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, డిఆర్ఓ పి వెంకటరమణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌సి హాస్టళ్ల సమస్యలు పరిష్కరించండి

ఎస్ఎఫ్ఐ జిల్లా నేతల డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని ఎస్‌సి హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ డిమాండ్ చేశారు. ఎస్‌సి హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు స్పందన కార్యక్రమంలో జెసి కె.శ్రీనివాసులు, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్‌కి అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ ఎస్‌సి కాలేజీ బాలికల వసతి గహాన్ని (సంతపేట–1) తక్షణం వేరే భవనంలోకి మార్చాలని, పెచ్చులు వూడి పడుతున్నాయన్నారు. హాస్టల్ శిధిలావస్థకు చేరిందని, గోడలన్నీ దెబ్బతిన్నాయన్నారు. ఎస్‌సి పాఠశాల హాస్టల్ శిధిలావస్థకు చేరిందని, వేరే భవనంలోకి మార్చాలన్నారు. కొద్దిపాటి వర్షానికి కారుతుందని తెలియజేశారు. ఎస్‌సి కాలేజీ బాలుర హాస్టల్ (అంజయ్య రోడ్) పరిధిలో వున్న పాత భవనాన్ని కూల్చేసి, ఆప్రాంతాన్ని చదును చేయాలన్నారు. పాత భవనంలో పాములు, తేళ్ళు సంచరిస్తున్నాయని, విద్యార్థులకు అసౌకర్యంగా పాత భవనం ఉందన్నారు. ఈ సమస్యలపై స్పందించిన సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్ మాట్లాడుతూ ఈ సమస్యలపై ఈ పాటికే డిపార్ట్‌మెంట్‌లో మాట్లాడి చర్చించామన్నారు. తొందరలోనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టి. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

అర్జీ ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

ప్రజాసమస్యల పరిష్కారం కోసమే స్పందన

అడిషనల్ ఎస్పీ మహేష్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల వ్రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన ద్వారా వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి, నిర్దిష్ట గడువులోపు చర్యలు తీసుకోని, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 20 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను అడిషనల్ ఎస్పీకి విన్నవించుకున్నారు. ఈ స్పందన కార్యక్రమంలో స్పందన సెల్ ఇన్స్పెక్టర్ వి.మాలకొండయ్య పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న అడిషనల్ ఎస్పీ మహేష్

ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలి: డిఎల్‌డిఒ

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రతి ఒక్కరూ ఆధార్‌ని అప్డేట్ చేసుకోవాలని డిఎల్‌డిఓ ఉషారాణి సూచించారు. మండలంలోని కలికివాయిలో సోమవారం నాడు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సభ నిర్వహించారు. డిఎల్‌డిఓ ఉషారాణి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. 2011 సంవత్సరానికి ముందుగా తీసుకున్న ప్రతి ఆధార్‌ను సచివాలయాలకు వెళ్లి అప్డేట్ చేసుకోవాలని, అలా చేసుకోపోతే ప్రభుత్వ పథకాలు రావని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ జమీ ఉల్లా సర్పంచ్ చిడిపూడి వెంకటరత్నం, ఎంపీటీసీ ఉల్చి అరుణ మండల జెసిఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, ఏపీఎం జయరాజ్, గహ నిర్మాణశాఖ ఏఈ నాగరాజు, పంచాయతీరాజ్ ఏఈ కోటా శ్రీహరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, వ్యవసాయ శాఖ అధికారులు ప్రభాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు. సాయంత్రం సమయంలో కనుమల్ల సచివాలయం వద్ద సభ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మలినేని ఇందిరా మలినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

10,736 పక్కాగహాల నిర్మాణమే లక్ష్యం

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పక్కా గహాల నిర్మాణాలు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు మెగా డ్రైవ్ కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జరిగింది. జగనన్న కాలనీలలో జిల్లా వ్యాప్తంగా 10,736 పక్కా గహాలు నిర్మించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. 2024 ఫిబ్రవరి 15వ తేదీలోగా నిర్మాణాలు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు లక్ష్యంగా నిర్దేశించిన గహాలలో 1,783 గహాలు రూఫ్ దశలో ఉండగా,8,061 గహాలు పునాది స్థాయిలో ఉండగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. లక్ష్యాలు చేరుకోవడానికి డిసెంబరు ఒకటో తేదీన మండల స్థాయిలో సమీక్షలు జరగాలని, డిసెంబర్ 4 నుంచి ఆరో తేదీ వరకు సచివాలయాల స్థాయిలో సమీక్షలు నిర్వహించుకోవాలన్నారు. మొదటి విడతలో 10 వేల గహాలు లక్ష్యం కాగా, 13వేల గహాలను పూర్తిచేసి లక్ష్యాలను అధిగమించామన్నారు. అదే స్ఫూర్తితో అధికారులు ముందుకు సాగాలన్నారు.

లబ్ధిదారులకు అవసరమైన పక్కాగహాల నిర్మాణ సామాగ్రి అందుబాటులో ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. ఇసుక, సిమెంట్, ఐరన్ కొరత లేకుండా చూడాలన్నారు. గహ నిర్మాణాలలో పునాదుల ఫిల్లింగ్ కోసం పూడికతీత దువ్వ ఇసుకను అందుబాటులో ఉంచాలన్నారు. దువ్వ ఇసుక తరలింపులలో లబ్ధిదారులకు సీనరేజ్ మినహాయించాలని ఏఎంఆర్ గ్రూప్ ప్రతినిధులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలో రెండు వేలకుపైగా సెంట్రింగ్ యూనిట్లు ఉండగా రానున్న మూడు నెలల్లో ధరలు పెంచరాదని ఆదేశించారు. అలాగే బ్రిక్స్ తయారీ దారులు ప్రస్తుతం ఉన్న ధరనే మూడు నెలలు కొనసాగించాలని, ధరలు పెరగకుండా చూడాలని యజమాన్యాలను ఆయన సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రతి వారం అధికారులు పక్కాగా సమీక్షలు చేసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతిరోజు గహ నిర్మాణాల పురోగతిపై సమక్షించుకోవాలన్నారు. ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వాలంటీర్లను భాగస్వాములను చేయాలన్నారు. లబ్ధిదారులకు అవసరమైన రుణాలు అందిస్తే గహాల నిర్మాణం పురోగతి ఉంటుందని అధికారులకు వివరించారు. లబ్ధిదారులను చైతన్యపరిచి పురోగతి సాధనకు కృషి చేయాలన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

'ఆడుదాం ఆంధ్ర' రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై రూపొందించిన గోడ పత్రాలను సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో ఆయన విడుదల చేశారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం డిసెంబర్ 15వ తేదీ నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా క్రీడలు జరుగుతాయని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ ప్రకటించారు. 15 సంవత్సరాలు నిండిన వారంతా క్రీడలలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. ముందస్తుగా సచివాలయాల వద్ద లేదా వాలంటీర్ల ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గహ నిర్మాణ శాఖ పీడి ప్రసాద్, జిల్లా చీఫ్ కోచ్ కె పాల్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు జి రవీందర్, పి సరోజిని, హెలా షారోన్, అనుబంధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి

నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షను కట్టుదిట్టంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష నిర్వహణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జరిగింది. కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ మూడో తేదీన నిర్వహించే పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 156 పాఠశాలల నుంచి 2,742 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పరీక్ష జరిగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ పి.వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి పివి రామారావు పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలివెళ్లిన నాయకులు

ప్రజాశక్తి-చీమకుర్తి

విజయవాడలో జరుగుతున్న మహాధర్నాకు చీమకుర్తి మండలం నుంచి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు కార్యకర్తలు తరలి వెళ్లారు. సోమవారం ఉదయం బస్సు ప్రయాణాన్ని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు ప్రారంభించారు. రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బెజవాడ శీను, క్రిష్టిపాటి చిన్నపరెడ్డి, సిఐటియు నాయకులు నాగయ్య తదితరులు తరలి వెళ్లారు.

మహా ధర్నాకు తరలుతున్న నాయకులు